

2021 నాటికే పూర్తి కావాల్సిన పోలవరాన్ని వైసీపీ నాశనం చేసింది


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




అమెజాన్ డాటా సెంటర్‌పై ఇరాన్ దాడి


ప‌చురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 143 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 22-07-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఇరాన్ అణు రహస్యం పర్వతం కిందకి వేల సెంట్రిఫ్యూజ్‌లు!

- పికాక్స్ పర్వతం కిందకి వేల సెంట్రిఫ్యూజ్‌లను తరలించిన ఇరాన్
- ఇజ్రాయెల్, అమెరికా దాడుల నుంచి రక్షణ కోసమే ఈ చర్య
- గత ఏడాది దాడుల తర్వాత రహస్యంగా తరలింపు జరిగిందని ఇజ్రాయెల్ నిఘా వర్గాల వెల్లడి



ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని మరింత రహస్యంగా కొనసాగిస్తోందని, వేల సంఖ్యలో యురేనియం శుద్ధి చేసే సెంట్రిఫ్యూజ్‌లను అత్యంత సురక్షితమైన భూగర్భ కేంద్రానికి తరలించిందని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు వెల్లడించాయి. - మిగతా 2 లో

## హమాస్ కొత్త అధినేతగా ఖలీల్ అల్ హయ్యా

- 2024 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ దాడుల్లో యాహ్యా సిన్వర్ హతం
- అంతర్గత ఎన్నికల ద్వారా బాధ్యతలు చేపట్టిన హమాస్ సీనియర్ నేత
- ఖతార్ కేంద్రంగా పనిచేస్తున్న ఖలీల్ అల్ హయ్యా
- చర్చల్లో హమాస్ తరఫున ముఖ్య సంప్రదింపులకర్తగా హయ్యా
- ఇజ్రాయెల్ దాడుల నుంచి ప్రాణాలతో బయటపడిన 64 ఏళ్ల నేత



ఇరాన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన నాయకుడిగా అంతర్జాతీయ గుర్తింపు పాలస్తీనా సాయుధ పోరాట గ్రూప్ హమాస్ తమ నూతన అత్యున్నత నాయకుడిగా ఖలీల్ అల్ హయ్యాను అధికారికంగా ఎన్నుకుంది. - మిగతా 2 లో

## 'బట్టలు పెట్టి పట్టాలిస్తా'

మంగళగిరిలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్



- మంగళగిరిలో ఇచ్చిన ప్రధాన హామీని నెరవేర్చిన మంత్రి లోకేశ్
- 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమంలో 3 వేల మందికి పట్టాల పంపిణీ
- సుమారు రూ.1000 కోట్ల విలువైన భూమికి శాశ్వత హక్కులు
- మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న మంత్రి
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధి వేగవంతం అవుతుందన్న భరోసా

ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీని నెరవేరుస్తూ, 'బట్టలు పెట్టి పట్టాలిస్తా' అన్న మాటను - మిగతా 2 లో

## గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా



- గుంటూరులో మహిళపై దాడి చేసిన ఘటనపై తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానన్న అంబటి
- ఈ ఘటనను గల్లా మాధవి సెటిల్‌మెంట్ చేయడానికి యత్నించారని ఆరోపణ
- ఘటన జరిగిన వెంటనే పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్న

గుంటూరులో మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే గల్లా మాధవిపై తాను - మిగతా 2 లో

## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్

## దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు

- దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ
- మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం
- ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం




ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం

## విద్యార్థుల ఆందోళనల వేళ నీట్ లీక్‌పై

# ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

- నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలన్న ప్రధాని మోదీ
- పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలని సూచన
- పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళనకారుల డిమాండ్
- నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఆయన పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను నిరోధించడం

## ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా



- రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్

నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో - మిగతా 2 లో

## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'

కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు



- ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య
- విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు
- విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత
- ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి

నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న - మిగతా 2 లో

## రాజకీయ నాటకాలు వద్దు

కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు
- వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య
- బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి కానీ, నిరంతరం ఆందోళన చేసేది కాదంటూ హితవు

కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటు - మిగతా 2 లో

# ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి

- బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు
- విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్న పొన్నం
- ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశం
- తాను కూడా ప్రతి నెల కనీసం 15 గురుకులాల్లో తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి




తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థుల వసతులపై రాష్ట్ర

## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు



- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్ కు తెలియదని ఎద్దేవా
- నీళ్ల నిర్వహణపై ప్రభుత్వానికి అవగాహన లేదని విమర్శ

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద నారుమడులు పోసుకున్న - మిగతా 2 లో

# గల్లా మాధవి ఏ దావా వేసినా ఎదుర్కొంటా

మొదటిపేజీ తరువాయి – చేసిన ఆరోపణలకు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నానని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవి స్వయంగా ఈ వ్యవహారాన్ని సెటిల్‌మెంట్ చేయడానికి ప్రయత్నించారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై పరువునష్టం దావా వేస్తానని చెబుతున్న సోదరి మాధవికి, నిరభ్యంతరంగా దావా వేసుకోవచ్చని తాను సవాల్ విసురుతున్నానని, ఎలాంటి న్యాయపరమైన దావానైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు. మహిళపై దాడి జరిగిన వెంటనే పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదని నిలదీశారు. ఎమ్మెల్యే మాధవి నేరుగా ఫోన్ చేసి చెప్పడం వల్లే పోలీసులు చర్యలు తీసుకోకుండా ఉపేక్షించారని ఆరోపించారు. గుంటూరు నడిరోడ్డుపై ఒక మహిళను వివస్త్రను చేయడానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే మాధవినేనని, ఒక టీడీపీ నేత ఒక మహిళ బట్టలిప్పదీసి కూర్చోబెట్టడం అత్యంత దారుణమైన విషయమని మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఒక మహిళకు రాగా, ఆమె వాటిని అందరికీ పంపించిందని, కానీ ఇప్పుడు ఆ మహిళనే టార్గెట్ చేస్తూ ఆమె సెల్ ఫోన్‌ను లాక్కున్నారని అంబటి తెలిపారు. ఆ వీడియోలు బయటకు రాకపోతే అసలు పోలీసులు కేసే నమోదు చేసేవారు కాదని దుయ్యబట్టారు. చట్టప్రకారం నడుచుకోకుండా ఎమ్మెల్యే చెప్పినట్లు వింటే భవిష్యత్తులో పోలీసులపైనే నిందలు పడతాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని... హోంశాఖ, పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించిన ఆయన, వచ్చే ఎన్నికల్లో ప్రజలే, ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వానికి పెద్ద దావా వేస్తారని వ్యాఖ్యానించారు.

# రాజకీయ నాటకాలు వద్దు

మొదటిపేజీ తరువాయి – సమావేశాల వేళ సభలో చర్చల్లో పాల్గొనకుండా, ప్రధానమంత్రి నివాసం వెలుపల నిరసనల పేరుతో రాజకీయ నాటకాలకు తెరలేపడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల బాధ్యత పార్లమెంటులో ప్రశ్నలు అడగటం, చర్చలు జరపడమే తప్ప, సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించడం కాదని ఆయన హితవు పలికారు. సభలో చర్చకు ఆస్కారం లేకుండా పదేపదే అంతరాయం కలిగిస్తూ, వాయిదాలకు కారణమవుతున్న కాంగ్రెస్, బయటకు వచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ నాటకాలాడుతోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బాధ్యతాయుతమైన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచే కుట్ర అని ఆయన ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ, నేడు ప్రజాస్వామ్యం విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అసోం, పుదుచ్చేరి వంటి అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను తిరస్కరించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీ ప్రజాసేవ కంటే రాజకీయ అవకాశవాదానికే పెద్దపీట వేస్తుందని, ప్రజలు ఇప్పటికే వారి నిజస్వరూపాన్ని గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రతీకాత్మకంగా చేతులకు సంకెళ్లు వేసుకోవడంపై ఆయన ఎద్దేవా చేస్తూ, ఆ పార్టీ రాజకీయ ఆకాంక్షలకు భారత ప్రజలు ఎప్పుడో సంకెళ్లు వేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు నిజంగా వాదనలు వినిపించాలనే చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దేశానికి బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అవసరమే కానీ, నిరంతరం గందరగోళం సృష్టించే ప్రతిపక్షం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు

మొదటిపేజీ తరువాయి – రైతులు ఇప్పుడు నీళ్లు లేక తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి మాటలు నమ్మి నాట్లు వేసుకుంటే, ఇప్పుడు నీళ్లు రాక ఆ నారుమడులన్నీ ముదిరిపోయి పుచ్చిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. దేవాదుల నుంచి 38.16 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, 22 రిజర్వాయర్లను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డైలాగులు కొట్టిందని విమర్శించారు. అసలు ఆ నీళ్ల మంత్రికి దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా తెలియదని హరీశ్ ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్ల నిర్వహణపై కనీస అవగాహన లేదని విమర్శించారు. దేవాదుల అనేది బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టు అని, ఆ విషయం కూడా కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం విషయంలో కుంటిసాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వం... మరి దేవాదుల వద్ద నీళ్లు ఎత్తడానికి ఏం అడ్డంకి వచ్చిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. తాను ప్రెస్ మీట్ పెట్టి నిలదీసిన తరవాతే మంత్రులు హెలికాప్టర్ వేసుకుని అక్కడికి పరిగెత్తారని తెలిపారు. రేపే మోటార్లు నడుపుతామని మంత్రులు ఒకరిని మించి ఒకరు ఉపన్యాసాలు దంచారని, కానీ ఎనిమిది రోజులు గడిచినా ఇప్పటికీ 10 మోటార్లు కూడా స్టార్ట్ కాలేదని ఎద్దేవా చేశారు. మంత్రులు వెళ్లిన రోజు ఏడు మోటార్లు నడిస్తే, తెల్లారేసరికి అవి ఐదుకి పడిపోయాయని, కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతల్లో శూన్యమని అన్నారు.ం

# ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి

మొదటిపేజీ తరువాయి – బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కఠిన నిబంధనలు విధించారు. బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌లతో (ఆర్‌సీవో) కీలకమైన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన... రాబోయే ఆగస్టు 30వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి తనిఖీలను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధివిధానాల్లో భాగంగా ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి, కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను నేరుగా సందర్శించాలని మంత్రి ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, స్వయంగా తాను కూడా ప్రతి నెలా కనీసం 15 గురుకులాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరగకుండా ఆహార నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యమిస్తూ, ఒత్తిడి తగ్గించేందుకు సైకాలజిస్టులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. మరొక వైపు సొంత భవనాలు లేని గురుకులాలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మూసీ గురుకులానికి సొంత భవన నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు కేటాయించే నిధుల్లో ఆరు శాతాన్ని అత్యవసర మరమ్మతులకు వినియోగించుకునేలా అనుమతించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి గురుకులంలో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థుల భాగస్వామ్యంతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతలను కూడా వారికి అప్పగించాలని ఆర్‌సీవోలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.

# ‘సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు’



మొదటిపేజీ తరువాయి – వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. యువత ఆవేదనను పట్టించుకోకపోతే దేశంలో ‘జెన్–జెడ్’ ఉద్యమం తప్పదని తాను పదినెలల కిందటే చెప్పానని గుర్తుచేశారు. ఢిల్లీలో జరిగిన నిరసనల తర్వాతైనా కేంద్రం జవాబుదారీతనం చూపించి, విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడాన్ని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు కల్పించిందని పేర్కొన్నారు. విభేదాల గొంతు నొక్కే ప్రయత్నాలను కేంద్రం వెంటనే ఆపాలని, జవాబుదారీతనం కోసం పోరాడుతున్న విద్యార్థులకు తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై తెలంగాణ కాంగ్రెస్ కూడా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పాల్గొన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పొన్నం డిమాండ్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తూ, పోలీసుల చర్యలను ఖండించారు.

# ‘బట్టలు పెట్టి పట్టాలిస్తా’

మొదటిపేజీ తరువాయి – నిలబెట్టుకున్నానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరిని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ‘మన ఇల్లు –– మన లోకేశ్’ కార్యక్రమం కింద మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన సుమారు 3 వేల మంది పేదలకు శాశ్వత భూహక్కు పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. “దశాబ్దాలుగా తమ ఇళ్లు, స్థలాలను ఎవరైనా లాక్కుంటారేమోనన్న భయంతో బతికిన ప్రజలకు ఈ రోజుతో ఆ భయం తొలగిపోయింది. కూటమి ప్రభుత్వం మీకు శాశ్వత హక్కును కల్పిస్తోంది. సుమారు రూ.1000 కోట్ల విలువైన ఈ భూమి ఇకపై మీ సొంతం. అవసరాలకు బ్యాంకులో పెట్టి రుణం కూడా తీసుకోవచ్చు” అని భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని చెప్పానని, ఈ రోజు ఆ హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. “కొడుకును గెలిపించుకోలేకపోయావని మా నాన్నను కూడా అవమానించారు. కానీ, ఐదేళ్లు మీ మధ్యే ఉండి మీ మనసు గెలుచుకోవాలని నిర్ణయించుకున్నా. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీలలో ఒకటి ఇచ్చి నన్ను గెలిపించారు. మీరిచ్చిన ఈ బలమే నన్ను ముందుకు నడిపిస్తోంది” అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తోందని లోకేశ్ అన్నారు. ‘రూ.4 వేల పింఛను’, ‘తల్లికి వందనం’, ‘అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ’ వంటి హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా పూర్తిగా చక్కబడలేదని, రూపాయి ఆదాయానికి రూ.1.40 పైసల ఖర్చు ఉందని, అయినప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీల డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని, రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని లోకేశ్ పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధుల కేటాయింపు వంటి అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలిచిన పవన్ కల్యాణ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని, ఈ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్.. దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు









కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా

మొదటిపేజీ తరువాయి – తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి.చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.



## ఇరాన్ అణు రహస్యం.. పర్వతం కిందకి వేల సెంట్రిఫ్యూజ్‌లు!

మొదటిపేజీ తరువాయి – నతాంజ్ అణు కేంద్రానికి దక్షిణంగా ఉన్న పికాక్స్ పర్వతం ప్రాంతంలో భూమి లోపల ఇరాన్ కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అమెరికాకు ఇజ్రాయెల్ సమాచారం అందించింది. గత ఏడాది జూన్‌లో ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా మధ్య 12 రోజుల పాటు చోటుచేసుకున్న ఉద్రిక్తతల అనంతరం ఈ తరలింపు ప్రక్రియ జరిగినట్లు తెలుస్తోంది. ఆ దాడుల్లో నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ అణు కేంద్రాలు దెబ్బతినడంతో, కీలక పరికరాలను కాపాడుకునేందుకు ఇరాన్ ఈ చర్యలు చేపట్టింది. ఈ అణు కేంద్రాల్లో యురేనియాన్ని యురేనియం హెక్సాఫ్లోరైడ్‌గా మార్చి, సెంట్రిఫ్యూజ్‌ల ద్వారా ఇరాన్ శుద్ధి చేసింది. అయితే అది ఇప్పటికీ వాయు రూపంలోనే ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అణుబాంబు తయారీకి ఈ వాయువును లోహంగా మార్చాల్సి ఉంటుంది. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇరాన్ వద్ద ప్రస్తుతం ఉన్నాయా అనే దానిపై స్పష్టత లేదు.

# విద్యార్థుల ఆందోళనల వేళ నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



మొదటిపేజీ తరువాయి – జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇవాళ జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ ‘మంగళ్ మిలన్’ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫూల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు. నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను ‘బొద్దింకలతో’ పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది. నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులకు దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల ప్రతిపాదన నిరసనకారుల నుంచే వచ్చిందని స్పష్టం చేశారు.

# హమాస్ కొత్త అధినేతగా ఖలీల్ అల్ హయ్యా

మొదటిపేజీ తరువాయి – 2024 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ సైన్యంతో జరిగిన ఎదురుకాల్పుల్లో హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ మరణించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఐదుగురు సభ్యుల కౌన్సిల్ నేతృత్వంలో కొనసాగిన హమాస్, ఇప్పుడు తన అంతర్గత ఎన్నికల ద్వారా 64 ఏళ్ల ఖలీల్ అల్ హయ్యాను పూర్తిస్థాయి అధినేతగా ప్రకటించింది. ఇస్మాయిల్ హనియే, యాహ్యా సిన్వర్ వంటి అగ్రనేతలు వరుసగా మరణించిన నేపథ్యంలో, ఖతార్ రాజధాని దోహా కేంద్రంగా హమాస్ రాజకీయ వ్యవహారాలను నడిపిస్తున్న అల్ హయ్యా చేతికి సంపూర్ణ నాయకత్వ బాధ్యతలు వచ్చాయి. హమాస్ వ్యవస్థాపక సభ్యుడైన అల్ హయ్యా, గాజాలో ఇజ్రాయెల్ దాడుల వేళ కాల్పుల విరమణ ఒప్పందాలు, బందీల విడుదల అంశాలపై మధ్యవర్తిత్వ చర్చల్లో హమాస్ తరఫున ప్రధాన ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. ఇజ్రాయెల్ దాడుల్లో తన కుమారులు, మనవళ్లు సహా కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆయన, పలుమార్లు తనపై జరిగిన హత్యాయత్నాల నుంచి సురక్షితంగా బయటపడ్డారు. 2025లో దోహాలో ఆయన ఉన్న ప్రాంగణంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపినప్పటికీ ఆయన ప్రాణాలతో బయటపడ్డారు. ఇరాన్, సిరియా వంటి దేశాలతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగిన అల్ హయ్యా ఎంపికతో, ఇజ్రాయెల్–హమాస్ పోరాటంలో ముమ్ముందు ఎలాంటి మార్పులు రానున్నాయోనన్న అంశంపై ఆసక్తి నెలకొంది.



అఖండ భూమి

బుధవారం 22-07-2026

# సినిమా షూటింగ్ లో బాలకృష్ణకు గాయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 21 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ పోర్ట్ లో జరుగుతున్న తాజా చిత్రం షూటింగ్లో హీరో టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రమాదానికి గురయ్యారు షూటింగ్ సమయంలో ఆయన జారి పడటంతో మోకాలికి స్వల్ప గాయం అయింది వెంటనే ప్రస్తుతం మైన చిత్ర బృందం ఆయనకు చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో స్కానింగ్ చేస్తున్నట్లు సమాచారం ఈ ఘటనపై అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

# జాతీయ రహదారుల భద్రత, సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై సమీక్ష సమావేశం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 21 (అఖండ భూమి న్యూస్):** భారత సుప్రీంకోర్టు ౹ాబశీ మోటు డబ్ల్యూ పి (సి) నెంబర్9/2025 (నిం౹డి పాలోడీ యాక్సిడెంట్) కేసులో జారీ చేసిన ఆదేశాల అమలు, జాతీయ రహదారులపై రోడ్డు భద్రతా చర్యలు, వివిధ శాఖల సమన్వయంపై మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్లో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎన్హెచ్ఏఐ డీజీఎం ఆర్. శాలిని, ఆర్ ౘ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వినోద్, జిల్లా రవాణా అధికారి టి. సంతోష్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్‌స్పాట్ల గుర్తింపు మరియు సత్వర పరిష్కారం, హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్స్, క్రాష్ బ్యారియర్లు, స్ట్రీట్ లైటింగ్, రోడ్డు భద్రతా మౌలిక వసతుల అభివృద్ధి, అత్యవసర వైద్య స్పందన వ్యవస్థ బలోపేతం, రహదారి ఇంజినీరింగ్ లోపాల సవరణ, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై విస్తృతంగా చర్చించారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, జాతీయ రహదారులపై భద్రతా ప్రమాణాలను పూర్తిస్థాయిలో అమలు చేసి సుప్రీంకోర్టు ఆదేశాలను సమయానికి పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపట్టిన చర్యలను వివరించి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేసి జిల్లా స్థాయి అనుసరణ నివేదికను సిద్ధం చేయాలని నిర్ణయించారు.

# ఏపీలో 19కి చేరిన కోవిడ్ కేసుల సంఖ్య

ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి..

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 19కు చేరగా..,

అత్యధికంగా వైఎస్సార్ కడప జిల్లాలో 8 కేసులు నమోదయ్యాయి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 21 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు, కాకినాడ జిల్లాల్లో రెండేసి, విశాఖ, ఏలూరు, నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో ఒక్కో కేసు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. తాజాగా నమోదైన కేసుల్లో ఒమిక్రాన్ =ఖీ.5 వేరియంట్‌ను గుర్తించినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. ఒమిక్రాన్ =ఖీ 5 వేరియంట్ లక్షణాలు కరోనా ఒమిక్రాన్ =ఖీ 5 వేరియంట్ లక్షణాలు సాధరణంగానే ఉంటాయని.. పెద్దగా ప్రమాదం లేదని నిపుణులు పేర్కొంటున్నారు. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, అలసట =ఖీ 5 లక్షణాలుగా తెలిపారు. సింగపూర్‌తో పాటు ఆగ్నేయాసియా దేశాల్లో =ఖీ 5 కేసులు వెలుగు చూస్తున్నాయని.. =ఖీ 5 వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదని ఆరోగ్యశాఖ వెల్లడించింది.

# తెలంగాణ అమరవీరుల స్తూపం మరుగున వేయడం అత్యంత దారుణం



**బోనకల్ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** బోనకల్ -- ఆంధ్రప్రదేశ్ వత్సవాయి సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్తూపం కనిపించకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలు కట్టడంపై వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకుడు ఇరుగు జానేష్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ సెక్రటరీ బీరెల్లి కార్తీక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలను అవమానించేలా వ్యవహరిస్తున్న అధికారుల బాధ్యతారాహిత్యాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారకార్థం సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన స్తూపం ఎంతో పవిత్రమైనదని,అటువంటి ఫ్లెక్సీలతో కప్పేసి మరుగున పడేయడం దారుణమని నాయకులు మండిపడ్డారు. తెలంగాణ అమరవీరులకు అవమానం: తెలంగాణ రాష్ట్ర సాధనకై ప్రాణత్యాగం చేసిన పోరాట యోధుల స్తూపం కనిపించకుండా ప్రకటనల ఫ్లెక్సీలు అడ్డుగా పెట్టడం అమరుల త్యాగాలను కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం: నిత్యం అనేకమంది అధికారులు, ప్రజాప్రతినిధులు తిరిగే ఈ సరిహద్దు మార్గంలో స్తూపం కనపడకుండా ఫ్లెక్సీలు వెలుస్తున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. శాశ్వత పర్యవేక్షణ కరువైంది: సరిహద్దుల్లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని సుందరీకరించి, కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందో లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపానికి అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను, బ్యానర్లను అధికారులు వెంటనే తొలగించాలి.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోకపోతే వైఎస్సార్ తెలంగాణ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని అన్నారు.

# చిరునోముల గ్రామంలో సర్పంచ్ అనుమోలు చంద్రకళ చేతుల మీదుగా రెండు చేతిపంపులు ప్రారంభం



**బోనకల్ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం వేగవంతంగా జరుగుతున్నాయని గ్రామ సర్పంచ్ అనుమోలు చంద్రకళ తెలిపారు. ఇందులో భాగంగానే గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యగా మంగళవారం 'గ్రేస్ సర్వీస్ సొసైటీ' వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రెండు నూతన చేతిపంపుల (బోరింగ్ పంపులను) సర్పంచ్ చంద్రకళ చేతుల మీదుగా వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామంలో ప్రజలకు ఎలాంటి మౌలిక వసతుల కొరత లేకుండా చూసేందుకు కృషి చేస్తున్నామని, దానికి సహకరిస్తూ ఉచితంగా బోరింగ్ పంపులు వేయించిన 'గ్రేస్ సర్వీస్ సొసైటీ' ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి సహకరించేందుకు సొసైటీ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు.గ్రామంలో తాగునీటి సమస్య తీర్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేతిపంపులు ఏర్పాటు చేసిన సర్పంచ్ అనుమోలు చంద్రకళతో పాటు గ్రేస్ సంస్థ ప్రతినిధులకు చిరునోముల గ్రామ ప్రజలు, పెద్దలు హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు జాను బి,ఎర్నెస్ట్ పాల్, నరేష్,పాస్టర్ మోహన్, సురేష్ లతో పాటు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక గ్రామ పెద్దలు,సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డి లో ఈతవనం మొక్కలు నాటిన ఎక్సైజ్ శాఖ అధికారి ముకుందా రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 21 (అఖండ భూమి న్యూస్):** వనమహోత్సవంలో భాగంగా ఈతమొక్కలు వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ౘ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఈతమొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రొహిబిషన్ ౘ ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈతమొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు



సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అలాగే, రాష్ట్రంలో ఈత చెట్ల పెంపకం గౌడ కుల వృత్తిదారుల జీవనోపాధికి ఎంతో ఉపయోగకరమని, ఈతమొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ జీవనోపాధికి కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ౹ాజూ అరుణ్ చంద్ర, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సంపత్ కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్ కుమార్, శ్రీనివాసరావు,౹ాజూ అన్నపూర్ణ, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీ జాన్, ఫరీద్, కానిస్టేబుళ్లు ఘోరీ, శ్రీ రాజు, శ్రీ దినేష్, శరత్, శ్రీ పవన్, బాబు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ శ్రీ లక్ష్మీ నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు ధర్మగోని కిషన్ గౌడ్, ట్రెజరర్ రాజేందర్ గౌడ్, సంఘ సభ్యులు శ్రీకాంత్ గౌడ్, రాజా గౌడ్, అంజా గౌడ్, శ్యామ గౌడ్, ప్రశాంత్ గౌడ్, నర్సా గౌడ్ తదితరులు పాల్గొని ఈతమొక్కలను నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరిగిన లాఠీచార్జును ఎంసీపీఐ(యూ)పార్టీ గా తీవ్రంగా ఖండిస్తున్నాం

ప్రశ్నించడం నేరమా- జవాబు కోరడం పాపమా

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

ఎంసీపీఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

**బెల్లంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణ ఎంసీపీఐ(యూ)పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎంసీపీఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ..ఢిల్లీ జంతర్ మంతర్ నుండి నిర్వహించిన "చలో పార్లమెంట్" కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది విద్యార్థులు,యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, విచక్షణారహితంగా భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత హేయమైన, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని ఎంసీపీఐ(యూ)పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తోందన్నారు.దేశ విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం,పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులు గత 20 రోజులుగా శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్నారు.ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రతినిధులతో చర్చలు జరిపి,వారి ఆందోళనలను వినిపించుకుని,తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉంది.అయితే ఆ దిశగా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం వల్ల పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయన్నారు.విద్యార్థులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన బదులు,కేంద్ర ప్రభుత్వం నిరసనలను అణచివేయడానికి బలప్రయోగాన్ని ఆశ్రయించడం అత్యంత దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు.ఆ హక్కును లాఠీలతో,బాష్పవాయు గోళాలతో అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.ఈ పరిస్థితి ఏర్పడడానికి కేంద్ర ప్రభుత్వ వైఖరే ప్రధాన కారణమని మేము భావిస్తున్నాము.ఆందోళన ప్రారంభ దశలోనే విద్యార్థి ప్రతినిధులతో చర్చలు జరిపి, వారి డిమాండ్లపై స్పందించి ఉండి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదన్నారు. సమస్యను సంభాషణ ద్వారా పరిష్కరించాల్సిన చోట బలప్రయోగం ద్వారా ఎదుర్కోవడం కేంద్ర ప్రభుత్వ పరిపాలనా వైఫల్యాన్ని ప్రతిబింబిస్తోంది.ప్రజాస్వామ్యంలో విభేదాలను అణచివేయడం కాదు,




వినడం మరియు పరిష్కారం కోసం కృషి చేయడమే ప్రభుత్వ బాధ్యత. విద్యార్థులపై జరిగిన ఈ దాడికి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎంసీపీఐ(యూ)పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ)పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,ఆరెపల్లి సతీష్ వంశీ తదితరులు పాల్గొన్నారు...

# సిక్కింలో కొండచరియలు విరిగిపడి 7 మంది మృతి సొరంగంలో చిక్కుకున్న 27 మంది కార్మికులు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 21 (అఖండ భూమి న్యూస్);** సిక్కింలోని నామ్చి జిల్లాలో నిర్మాణంలో ఉన్న సమర్‌దుంగ్-మామరింగ్ టన్నెల్ బయట భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో సుమారు 27 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా బయటకు తీసేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, ఈ ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు కార్మికులు మృతి చెందినట్లు జిల్లా యంత్రాంగం అధికారికంగా ధృవీకరించింది. మృతదేహాలను సింగ్తం జిల్లా ఆసుపత్రి, గ్యాంగ్‌టాక్‌లోని ౹ాచీవీ ఆసుపత్రి, నామ్చి జిల్లా ఆసుపత్రులకు తరలించారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో అధికారులకు అతిపెద్ద సవాలు.. టన్నెల్ లోపల నిండిపోయిన ప్రమాదకరమైన మీథేన్ గ్యాస్ ఉండటమని అధికారులు చెబుతున్నారు. కొండచరియలు విరిగిపడటంతో భూమి, రాళ్ల పొరలు జరిగి ఈ గ్యాస్ బయటకు విడుదలైనట్లు భావిస్తున్నారు. గ్యాస్ ప్రభావం వల్ల సహాయక చర్యల్లో పాల్గొంటున్న పలువురు రెస్క్యూ సిబ్బందికి తల తిరగడం, మరికొందరు స్పృహ తప్పిపడిపోవడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దీనికి తోడు టన్నెల్ మార్గం చాలా ఇరుకుగా ఉండటం, పొగ లేదా మబ్బు వల్ల దారి సరిగ్గా కనిపించకపోవడం కూడా రెస్క్యూ టీమ్‌కు తీవ్ర అడ్డంకిగా మారాయి. అందుకే అత్యంత జాగ్రత్తగా ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం నామ్చి జిల్లా యంత్రాంగం ఎన్ హెచ్ పి సి (చీనూజ) అధికారులు, ఎస్‌డిఆర్‌ఎఫ్ (౹ాణ=ఖీ), ఎన్డీఆర్ఎఫ్ (చీణ=ఖీ), సిక్కిం పోలీసులు, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్, ఆరోగ్య శాఖలతో కలిసి నిరంతరం రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తోంది. అలాగే సిక్కిం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (౹ాణాహీూ) అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తోంది. కొండచరియలు విరిగిపడి టన్నెల్ ప్రవేశ మార్గం పూర్తిగా శిథిలాలతో మూసుకుపోవడంతో, లోపల ఉన్న కార్మికులను సురక్షితంగా కాపాడేందుకు రెస్క్యూ బృందాలు శ్రమిస్తున్నాయి.

# ముష్టికుంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన 'వాటర్ డిస్పెన్సర్' ప్రారంభించిన సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు



**బోనకల్ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** బోనకల్ మండల పరిధిలోగల ముష్టికుంట్ల పంచాయతీ కార్యాలయంలో ప్రజల కోసం నూతన వాటర్ డిస్పెన్సర్ ప్రారంభం ముష్టికుంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయానికి వివిధ రకాల సేవల కోసం విచ్చేసే ప్రజల తాగునీటి సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన 'బాటిల్డ్ వాటర్ డిస్పెన్సర్' (ఫ్రిజ్)ను గ్రామ పంచాయతీ గౌరవ సర్పంచ్ శ్రీ పిల్లలమర్రి నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయతీ కార్యాలయానికి రోజూ అనేక పనుల నిమిత్తం వచ్చే గ్రామ ప్రజలకు, వృద్ధులకు వేసవిలో తాగునీటి ఎద్దడి కలగకుండా ఉండేందుకు ఈ వసతిని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.ప్రజల సంక్షేమం మరియు సౌకర్యాలే ధ్యేయంగా గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్థానిక షైన్ హై స్కూల్‌లో ఘనంగా లూసిడా హ్యాండ్‌రైటింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతం...



**బోనకల్ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** స్థానిక షైన్ హై స్కూల్‌లో శంకు చక్ర వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల లూసిడా హ్యాండ్‌రైటింగ్ శిక్షణ కార్యక్రమం మంగళవారంతో విజయవంతంగా ముగిసింది.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగంలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ శిబిరంలో పాఠశాలకు చెందిన 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా తెలుగు, హిందీ మరియు ఇంగ్లీష్---మూడు భాషలలో స్పష్టంగా, వేగంగా మరియు సుందరంగా ఎలా రాయాలో లూసిడా నిపుణులు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. సరైన పద్ధతిలో పెన్ను పట్టుకోవడం, అక్షరాల పరిమాణం, వాక్యాల మధ్య దూరాలు మరియు చేతివ్రాత శైలిని మెరుగుపరుచుకునేందుకు పలు మెళకువలను నేర్పించారు.ఈ సందర్భంగా షైన్ హై స్కూల్ కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ,విద్యార్థుల విద్యా ప్రయాణంలో చేతివ్రాత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. "లూసిడా హ్యాండ్‌రైటింగ్ శిక్షణ అనేది విద్యార్థుల చేతివ్రాతను ఎంతగానో మెరుగుపరుస్తుంది. అందమైన, స్పష్టమైన రాత వల్ల పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఆత్మవిశ్వాసం పెరగడానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా మరిన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయితిపాముల శ్వేత, లూసిడా సంస్థ ప్రతినిధులు, ప్రముఖ ట్రైనర్లు పి. ప్రశాంత్, సిద్ధార్థ, టి. సర్వేష్, కె. సాయిలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యం అభినందనలు తెలిపింది.

# రామకృష్ణాపురంలో ఆర్ఓబీ నిర్మాణానికి శ్రీకారం



**చింతకాని, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** చింతకాని మండలంలోని రామకృష్ణాపురం 107 రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి కీలక ముందడుగు పడింది. మంగళవారం మండల తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్, ఇతర అధికారులు గ్రామాన్ని సందర్శించి రైతులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్ఓబీ నిర్మాణానికి అవసరమైన సర్వే పనులు త్వరలో ప్రారంభిస్తామని, భూములు కోల్పోయే రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు వెల్లడించారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉపసర్పంచ్ గాదె రామారావు, అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో 107 రైల్వే గేట్ వద్ద ఆర్ఓబీ నిర్మాణానికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆర్ఓబీ నిర్మాణం త్వరలో ప్రారంభం కానుండటంతో రామకృష్ణాపురం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# చింతకానిలో బిజెపి మండల సమావేశం

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి




**చింతకాని జూలై 21 (అఖండ భూమి న్యూస్):** చింతకాని మండల భారతీయ జనతా పార్టీ (బిజెపి)ఆఫీసులో మంగళవారం పార్టీ మండల అధ్యక్షులు కొండా గోపి అధ్యక్షతన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడింది.ఈ సమావేశానికి జిల్లా సీనియర్ నాయకులు, చింతకాని మండల ప్రభారి బోయినపల్లి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండలంలో పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్తా పునాది రాయిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.క్షేత్రస్థాయిలో బిజెపి భావజాలాన్ని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.పార్టీ బూత్ స్థాయి కమిటీల పనితీరు, భవిష్యత్ కార్యక్రమాల నిర్వహణపై సమగ్రంగా చర్చించి,కార్యకర్తలకు పలు కీలక సూచనలు మరియు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు గోదా మంగయ్య,ఇమ్మడి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను, అనగానీ రామారావు, బొర్రా శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆవులూరి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 22-07-2026

## బెల్లంపల్లి,కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని జర్నలిస్టుల కాలినిని కబ్జా దారుల నుండి కాపాడండి

విప్లవ కార్మిక సంఘాల డిమాండ్.




**బెల్లంపల్లి జులై21(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో హైవే రోడ్డు ప్రక్కన జర్నలిస్టులకు కేటాయించిన భూమిని కొంతమంది భూకబ్జాదారులు,కబ్జా చూస్తున్నారని ఈ సందర్భంగా విప్లవ సంఘాల నాయాలులు మాట్లాడుతూ...బుకబ్జా దారులకు వారికి ఉన్న అండదండలతో జర్నలిస్టుల కాలిని కూడా కబ్జా చేస్తున్నారన్నారు.కన్నాల గ్రామ పంచాయితీ ఏరియాలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి కలదు.ఈ యొక్క ప్రభుత్వ భూమిని కొంతమంది అధికార బలంతో వెంచర్లు వేసి అమ్ముకుంటున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా చెవిటి వాడి ముందు శంఖం ఊదిన చందంగా వ్యవహరిస్తున్నారన్నారు.ఇప్పటికైనా శాసనసభ్యులు,రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని జనరలిస్టుల కాలిని కాపాడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్ ఏరియా కూడా భూ కబ్జా జరుగుతున్నదని, రెవెన్యూ శాఖ ఎన్ని బోర్డులు పెట్టిన రాత్రికి రాత్రి మాయం చేసి తెల్లవరసరికి సింగిల్ రూమ్ లో నిర్మిస్తున్నారన్నారు.దీన్ని బట్టి అర్థమవుతుంది వారికి ఎవరి ప్రోత్సాహంతో నిర్మిస్తున్నారో ప్రజలందరికీ అర్థమవుతుందన్నారు.కాబట్టి ఇప్పటికైనా శాసనసభ్యులు అలాగే రెవెన్యూ శాఖ అధికారులు జర్నలిస్టుల కాలినినీ జర్నలిస్టులకు కేటాయించి మిగతా ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని వారికి ఇల్లు కేటాయించాలని విప్లవ కార్మిక సంఘాలుగా మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.అలాగే భూ కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు గైకొనాలని సూచిస్తున్నాం.లేని పక్షంలో జరుగబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టి.మని రామ్ సింగ్ (టీఎస్టీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అంబాల మహేందర్ (ఎస్జీకేఎస్)సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు,ఎం.పోచ మల్లు ఏఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గోగర్ల శంకర్,టియుసిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రత్నరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పిన : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలం, చందవరం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాటుకూరి రత్నరాజు అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించిన ప్రత్తిపాటి పుల్లారావు, పార్టీ నాయకులు ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి రత్నరాజు అందించిన సేవలు అపారమైనవని, వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రత్నరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పిన ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండారు పల్లి సత్యనారాయణ,మండల పార్టీ నాయకులు ,చందవరం గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రౌతులపూడి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రత గిరిజనులతో కలిసి రామ్ కుమార్ బేటాయింపు








**కాకినాడ జిల్లా రౌతులపూడి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడిలో బీజేపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ తూర్పుగోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్‌కు పోలీసుల తీరుపై వివాదం నెలకొంది. ఈ నెల 19న రౌతులపూడి మండలం జల్దం గ్రామంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ పర్యటన సందర్భంగా గిరిజన సమస్యలను వివరించేందుకు సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తున్న రామ్‌కుమార్‌ను పోలీసులు రౌతులపూడిలో అడ్డుకున్నారు  దీనిని తీవ్ర అవమానంగా భావించిన రామ్‌కుమార్, తన అనుచరులు, గిరిజనులతో కలిసి రౌతులపూడి పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. గిరిజనుల సమస్యలను తెలుసుకుని రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లేందుకు వెళ్తున్న తనను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. రౌతులపూడి ప్రాంతంలో నల్లరాయి క్వారీలు, భారీ లారీల రాకపోకల వల్ల రోడ్లు దెబ్బతినడం, పర్యావరణ కాలుష్యం పెరగడం, గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రామ్‌కుమార్ ఆరోపించారు. గిరిజన ప్రాంతాల సహజ సంపదను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కొందరు బడా వ్యాపారులు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని, ఈ అక్రమాలపై తాను ప్రశ్నిస్తాననే ఉద్దేశంతోనే తనను సమావేశానికి వెళ్లకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. గిరిజనుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, అక్రమ మైనింగ్, నల్లరాయి క్వారీల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని రామ్‌కుమార్ డిమాండ్ చేశారు

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు,పరుపులు,రగ్గులు పంపిణీ చేసిన వెన్నా శివ,మేడిశెట్టి బాబీ

--ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశాలతో విద్యార్థులకు సామాగ్రి అందజేసిన కూటమి నాయకులు

--కత్తిపూడి బాలుర వసతి గృహంలో కార్యక్రమం



**శంఖవరం,జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్లు,పరుపులు,రగ్గులను కూటమి నాయకులు పంపిణీ చేశారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,రాష్ట్ర జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,వారికి అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బద్ది రామారావు,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,జనసేన పార్టీ శంఖవరం మండల అధ్యక్షుడు గాబు సుభాష్,కత్తిపూడి టీడీపీ గ్రామ అధ్యక్షుడు కేలంగి జన,మాజీ ఎంపీటీసీలు సాధనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,టీడీపీ నాయకులు గౌతు కన్నారావు,రౌతు శివ,నాయుడు బుజ్జి, నక్కా శ్రీను,జనసేన నాయకులు కీర్తి కుమార్,వసతి గృహ సంక్షేమ అధికారి శివకోటి మణికుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

సీజనల్ వ్యాధులపై యంత్రాంగం అప్రమత్తమవ్వాలి

గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి







**బెల్లంపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని సీఐటీయూ (సీఐటీయూ) కార్యాలయంలో మంగళవారం దాగం రాజారాం అధ్యక్షతన సీపీఎం బెల్లంపల్లి ఏరియా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.?ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శి బోడెంకి చందు ముఖ్యఅతిథిగా హాజరై  అయన మాట్లాడుతూ...వర్షాకాలం ప్రారంభం కావడంతో జిల్లాలో పోడు భూముల్లో విత్తనాలు నాటేందుకు వెళ్తున్న రైతులను అటవీ శాఖ (ఫారెస్ట్)అధికారులు అడ్డుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల్లో అనేకమంది రైతులకు పోడు వ్యవసాయం తప్ప వేరే జీవనోపాధి లేదని,ఇలాంటి సమయంలో అధికారులు నిర్బంధాలకు గురిచేస్తే ఆ పేద కుటుంబాలు ఎలా బతకాలని ప్రశ్నించారు.రైతులు స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకునేలా చూడాలని, పోడు భూములకు ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.?సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి.?వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ జ్వరాలు,ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.జిల్లా యంత్రాంగం మరియు ఆరోగ్య శాఖ తక్షణమే అప్రమత్తమై గ్రామాల్లో శానిటేషన్ పనులు చేపట్టి,మురుగు కాలువలను (మోరీలను) శుభ్రం చేయించాలి.?బ్లీచింగ్ పౌడర్ చల్లించి,నివాసాల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా రక్తం, మూత్ర పరీక్షలు(బ్లడ్ ౘ యూరిన్ టెస్ట్స్)నిర్వహించి,అవసరమైన మందులను అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించాలి. అనంతరం గుమాస అశోక్ మాట్లాడుతూ..బెల్లంపల్లి పట్టణంలో ఆరు నెలల క్రితం రోడ్డు వెడల్పు పనుల కోసం ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులు,చేపల/పూల దుకాణాలు, ఫుట్‌పాత్ షాపులను తొలగించారని తెలిపారు. అయితే, రోడ్డు తవ్వకాలు జరిపి కంకర వేసి నెలల తరబడి అలానే వదిలేయడం వల్ల వాహనదారులు,పట్టణ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు స్పందించి నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.?ఈ సమావేశంలో సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు అబ్బోజు రమణ,చల్లూరి దేవదాస్,దాగం రాజారాం,పేల్పుల శంకర్,దుర్గం సజీవన్,దాగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాల పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించిన జిల్లా వైద్య ౘ ఆరోగ్య శాఖ

జిల్లా వైద్య ౘ ఆరోగ్యశాఖ అధికారి జె. వెంకటి..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 21 (అఖండ భూమి న్యూస్):** (డి ఎం హెచ్ ఓ) ఆధ్వర్యంలో నేడు కామారెడ్డి పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ యూపీ  హెచ్ సి, ఇస్లాంపురా యూపీహెచ్ సి , యు ఎఫ్ హెచ్ సి కామారెడ్డి కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో సమగ్ర సమీక్ష సమావేశం ఐ డి ఓ సి సమావేశ మందిరం లో మంగళవారం నిర్వహించారు.  ఈ సమావేశంలో జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం (ఎన్సీబీ ప్రోగ్రాం), జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమం (ఎన్ టి సి పి), మాతా-శిశు ఆరోగ్య కార్యక్రమం (ఎం సి హెచ్ ప్రోగ్రాం) మరియు సార్వత్రిక టీకా కార్యక్రమం (యుఐపి) అమలుపై సుదీర్ఘంగా సమీక్షించారు.ముఖ్యంగా  ఎన్ సి డి కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లాలో హైపర్‌టెన్షన్, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, నిర్ధారణ, చికిత్స, మందుల అందుబాటు, ఫాలో-అప్ సేవలు, డిజిటల్ నమోదు, లక్ష్యాల సాధన, ఆరోగ్య కేంద్రాల వారీగా పురోగతి, లోపాలు , వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సవివరంగా చర్చించారు. అలాగే 30  సంవత్సరాలు పైబడిన ప్రజలందరికీ క్రమం తప్పకుండా ఎన్ సి డి స్క్రీనింగ్ నిర్వహించాలని, అర్హులైన ప్రతి వ్యక్తికి పరీక్షలు పూర్తి చేసి అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సందర్శనల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్ టి సి పి క్షయ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎం సి హెచ్ కార్యక్రమం కింద గర్భిణీల నమోదు, ప్రసవపూర్వ పరీక్షలు, అధిక ప్రమాద గర్భిణీల గుర్తింపు, సంస్థాగత ప్రసవాలు, ప్రసవానంతర సంరక్షణ, శిశు ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. యుఐపి కార్యక్రమంలో ప్రతి చిన్నారికి, గర్భిణికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు పూర్తిగా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఒక్క అర్హులు మిగలకుండా టీకాకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డా. రాజు, డిప్యూటీ డిఎంహెచ్ ప్రోగ్రాం అధికారులు డా. ప్రదీప్, డా. వెంకటస్వామి, డా. మోనిక (ఎపిడెమియాలజిస్ట్), బి. మహేందర్ రెడ్డి, డిప్యూటీ జిల్లా ఎక్స్‌టెన్షన్ ౘ మీడియా అధికారి (డ్రై డెమో . ), శ్రీనివాస్ రెడ్డి (ఏ ఎం ఓ), చలపతి (డి ఎస్ డి), సిద్ధిరామేశ్వర్, అశ్విని, వైద్యాధికారులు, పి హెచ్ సి /యు పి హెచ్ సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి ప్రతిభావంతులకు ఎమ్మెల్యే సత్యప్రభ ఘన సన్మానం

--విద్యార్థులకు మెమెంటోలు,నగదు ప్రోత్సాహకం అందజేత

--ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ప్రోత్సాహక కార్యక్రమం






**ఏలేశ్వరం, జూలై 21 (అఖండ భూమి న్యూస్):**సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి సౌజన్యంతో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ చేతుల మీదుగా విద్యార్థులకు మెమెంటోలు,రూ.60వేల విలువైన నగదు అందజేశారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన తల్లిదండ్రులు,ఎంఈవోలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థుల విజయాల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం,ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు.విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జిని పలువురు గ్రామాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కె కీర్తి,ఎంపీడీవో రామరాజు వర్మ,ఎంఈవోలు ఎం అబ్బాయి,వరలక్ష్మి,మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,ఏలేశ్వరం టౌన్ నాయకులు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపి,గట్టెం వెంకటరమణ,రూరల్ నాయకులు పసల సూరిబాబు,సూతి బూరయ్య,బస్సా మహాలక్ష్మి ప్రసాద్,మైరాల కనకారావు,బ్యాంకు రాజు,నూకతాటి ఈశ్వరుడు,చిక్కాల లక్ష్మణరావు,వణుం మంగ,అలర్క రాజు,కొప్పుల బాబ్జి,జిగటాపు సూరిబాబు,బుద్ధ ఈశ్వరరావు,గంగిరెడ్ల మణికంఠ,మాగాపు వీరబాబు,పలివెల శ్రీనివాస్,పలివెల వెంకటేష్,బచ్చల నాగశివ,కన్నబాబు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రవరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

--రూ.8 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

--హ్యాండ్ బోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**ఏలేశ్వరం, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శంకుస్థాపన చేశారు.మండల పరిషత్ నిధుల నుంచి రూ.8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన నేత మేడిశెట్టి బాబీ శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామంలోని శివాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్ బోర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,ఎంపీడీవో రామరాజు వర్మ, స్థానిక నాయకులు జిగాటపు సూరిబాబు,కొప్పుల బాబ్జి,బొదిరెడ్డి గోపి,పసల సూరిబాబు, సూతి బూరయ్య,బస్సా మహాలక్ష్మి ప్రసాద్,మైరాల కనకారావు,బ్యాంకు రాజు,నూకతాటి ఈశ్వరుడు,చిక్కాల లక్ష్మణరావు,బుద్ధ ఈశ్వరరావు,గంగిరెడ్ల మణికంఠ,మాగాపు వీరబాబు,పలివెల శ్రీనివాస్,పలివెల వెంకటేష్,బొట్టా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిసిన ముదునూరి మురళీకృష్ణరాజు



**ప్రత్తిపాడు, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం,రానున్న కార్యక్రమాలపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది.నరసాపురం పార్లమెంటులో పార్టీ శ్రేణుల సమన్వయం,ప్రజా సమస్యలపై పోరాటానికి సంబంధించి పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

## షైనింగ్ స్టార్ అవార్డు గ్రహీత తనూజాకు తెదేపా యువ నాయకులు గెడ్డం ఆనంద్ అభినందనలు

-పట్టుదల, కృషికి దక్కిన గుర్తింపు.. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష




**గొలుగొండ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం పాతమల్లంపేట గ్రామానికి చెందిన విద్యార్థిని మామిడి తనూజా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి "షైనింగ్ స్టార్ అవార్డు--2026" అందుకోవడం పట్ల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గెడ్డం ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. తనూజా కృషి, పట్టుదల, అంకితభావానికి ఈ అవార్డు నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మరిన్ని విజయాలు సాధించి పాతమల్లంపేట గ్రామానికి, అనకాపల్లి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ తనూజాకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## తడి, పొడి చెత్త సేకరణ రిక్షాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

--ఏలేశ్వరం మండలంలోని పంచాయతీలకు 22 రిక్షాలు అందజేసిన ఎమ్మెల్యే సత్యప్రభ

--ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో కార్యక్రమం





**ఏలేశ్వరం, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా తడి,పొడి చెత్త సేకరణ రిక్షాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు 22 చెత్త సేకరణ రిక్షాలను ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా ఆయా పంచాయతీ ప్రతినిధులకు అందజేశారు.ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు,సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కె కీర్తి,ఎంపీడీవో రామరాజు వర్మ,మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, ఏలేశ్వరం పట్టణ నాయకులు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపి, రూరల్ నాయకులు పసల సూరిబాబు,సూతి బూరయ్య,బస్సా మహాలక్ష్మి ప్రసాద్,మైరాల కనకారావు,అలర్క రాజు, వణుం మంగ,బ్యాంకు రాజు,నూకతాటి ఈశ్వరుడు,చిక్కాల లక్ష్మణరావు,జిగటాపు సూరిబాబు,బుద్ధ ఈశ్వరరావు,గంగిరెడ్ల మణికంఠ,మాగాపు వీరబాబు,పలివెల శ్రీనివాస్,పలివెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట హైస్కూల్లో ఈ నెల 24న మెగా పేరెంట్స్ డే... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 24న మెగా ౹ాంవీ 3.1 - పేరెంట్స్ డే కార్యక్రమం కు మంగళవారం రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వాన పత్రిక అందించిన హై స్కూల్ అధ్యాపక బంధం .

కార్యక్రమ ప్రధాన అంశాలు:

- లివిద్యార్థుల ప్రగతి, హాజరు, ఫలితాలలిపై తల్లిదండ్రులతో చర్చ
- పాఠశాల అభివృద్ధి మరియు అవసరాలపై సమీక్ష
- తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల మధ్య ప్రత్యక్ష సమన్వయం

ఈనెల 27వ తేదీన రాజపూడి లో నిర్వహించే అమరావతి ఛాంపియన్ షిప్ 2026 లోగోను ఆవిష్కరించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఆహ్వానించిన మండల పిటి ఉపాధ్యాయులు.

ఈ కార్యక్రమంలో

విద్యావతి, ౖ.ఎ.ూ. రంగారావు, ఙ. బాబురావు, ఎ.ూ.చీ. కుమారి, వీ. కృష్ణ చైతన్యం, ఙ. విద్యావతి, ఙ. ప్రసాద్ కుమార్, ౖ. నరసింహ కుమార్ ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట సాగుతో యూరియా వినియోగం తగ్గుతుంది

మండల వ్యవసాయ అధికారి" పి శివరాం ప్రసాద్"





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 21 (అఖండ భూమి న్యూస్):** పచ్చిరొట్ట సాగు తో యూరియా వినియోగం తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ రైతులకు వివరించారు. మంగళవారం చిట్టెంపాడు, రామన్నపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో శివరాం ప్రసాద్ మాట్లాడుతూ వరి నారుమడుల్లో రైతులు తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులపై పలు సూచనలు చేశారు. అలాగే రైతులు చిరుధాన్యాలు రాగి సాగు పెంపకంపై ప్రత్యేకంగా ఏడాది రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఏపీ ఏ ఐ ఎం ఎస్ యాప్ ద్వారా రైతులు యూరియా డిఏపి తీసుకునే విధానంపై అవగాహన కల్పించారు. రైతులు పండించిన పంటలను నమోదును గ్రామ సహాయ వ్యవసాయ అధికారి లేదా ఉద్యాన శాఖ అధికారి ద్వారా నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం లేదా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభించినప్పుడు అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఇది ప్రభావం వల్ల పంట నష్టపరిహారం పొందడానికి రైతులు క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. కూరగాయలు సాగు యాజమాన్య పద్ధతులపై కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయ అధికారి పాల్గొన్నారు

## రైతులకు ఆధునిక సాగుపై అవగాహన కల్పించిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం

-గుండుపాల, జి.కొత్తూరు గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు

-పీఎం-కిసాన్, పంటల బీమా, సబ్సిడీ పథకాలపై రైతులకు వివరాలు





**గొలుగొండ, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో గొలుగొండ మండలంలోని గుండుపాల, జి.కొత్తూరు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి సుదరాణి ఆధ్వర్యంలో మంగళవారం "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు. కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బాబు వ్యవసాయ యాంత్రీకరణ, ఎల్‌నీనో ప్రభావంతో పంటల్లో వచ్చే మార్పులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల ప్రణాళికపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఏపీఏఐఎంఎస్ ద్వారా ఎరువుల పంపిణీ విధానం, పంటల బీమా, పీఎం-కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలతో పాటు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాల లభ్యత గురించి వివరించారు. ఉద్యానవన శాఖ అధికారి శిరీష ఉద్యాన శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

-కొత్తమల్లంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో అభినందన సభ నిర్వహణ




**గొలుగొండ జూలై 21 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కొత్తమల్లంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న ముగ్గురు విద్యార్థులకు మంగళవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పీవీఎస్ఆర్ కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించి మరిన్ని పురస్కారాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.

## ఏటిగైరంపేటలో 'అభయ' అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

-మహిళల భద్రత, చట్టపరమైన హక్కులపై సమగ్ర అవగాహన

-హెల్ప్‌లైన్ సేవలు, సైబర్ నేరాల నివారణపై సూచనలు






**గొలుగొండ, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏటిగైరంపేట గ్రామంలో మంగళవారం గొలుగొండ పోలీసులు "అభయ" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 300 మంది మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల నివారణకు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను రూరల్ సిఐ రేవతమ్మ వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112 ఎమర్జెన్సీ, 181 మహిళా హెల్ప్‌లైన్, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, చిన్నారుల రక్షణ కోసం 1098 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించే విధానాన్ని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, ఆరోగ్యపరమైన, సామాజిక దుష్పరిణామాలతో పాటు గృహ హింస, మహిళలపై వేధింపులు, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లో మహిళల రక్షణకు సంబంధించిన నిబంధనలు, మహిళల హక్కులు, సంక్షేమ సేవలపై అవగాహన కల్పించారు. అలాగే ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, మహిళల భద్రత కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లాజగ్గంపేట, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** స్థానిక జగ్గంపేట సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో, కోనేటి వీధి బాలుర వసతి గృహంలో ప్రభుత్వం అందిస్తున్న మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. వార్డెన్లు పడాల రోజా, పిట్ట ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి విద్యార్థి పేరు, చదువు, ఊరు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో అందిస్తున్న ఆహారం, వంట గదులను పరిశీలించారు. ప్రభుత్వం ఇస్తున్న ఒక పరుపు, ఒక దుప్పటి, ఒక బెడ్ షీట్, ఒక దిండు, రెండు నైట్ డ్రెస్సులు, ఒక రగ్గు, స్టీల్ ప్లేట్, గ్లాసు, గిన్నె, సబ్బులు, పేస్ట్, దువ్వెన తదితర అన్ని రకాల మెటీరియల్ ను ప్రతి విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థను సమూలంగా మార్చుతున్నారని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. అన్ని వసతులతో పాటు తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, రాబోయే ఏడాది షైనింగ్ స్టార్స్ అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. బాలుర వసతి గృహంలో ఆహారం వసతులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు అందరి ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి వైద్య పరీక్షలు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, కన్నబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, పాండ్రంగి రాంబాబు, చదరం చంటిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, వేములకొండ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## కోట ఎస్సీ గురుకులాన్ని వెంటనే పునరుద్ధరించాలి లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాము

విద్యార్థుల తల్లితండ్రులు,

బహుజన యూత్ ఫోర్స్ డిమాండ్లు





**నెల్లూరుజిల్లా కోట మండలం కోట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** కోట మండలంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాలను ఎత్తివేయడంపై దళిత విద్యార్థుల తల్లిదండ్రుల,విద్యార్థులు, బహుజన యూత్ ఫోర్స్ నాయకులు మంగళవారం గురుకులం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.పేద దళిత కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించిన గురుకులాన్ని అకస్మాత్తుగా మూసివేయడం వల్ల వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత విద్యార్థులను ఇతర గురుకులాల్లో చేరాలని సూచించడం అమానవీయ చర్య అని తల్లిదండ్రులు మండిపడ్డారు. ఇప్పటికే కొత్త వాతావరణానికి అలవాటు పడిన పిల్లలను మధ్యలో పంపించడం వారి చదువుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు,బహుజన నాయకులు మాట్లాడుతూ దళిత పిల్లలకు చదువే అసలైన ఆయుధమని,ఆ ఆయుధాన్నే ప్రభుత్వం లాక్కుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు.దళితుల విద్యా హక్కులను కాలరాస్తూ సామాజిక న్యాయాన్ని అవమానిస్తున్నారని ఆరోపించారు.ఏళ్లుగా పేద దళిత కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందిస్తున్న గురుకులాన్ని అకస్మాత్తుగా మూసివేయడంతో తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాల ప్రారంభమై చదువులు సాగుతున్న సమయంలో పిల్లలను వేరే గురుకులంలో చేరాలని చెప్పడం వల్ల సరైన వాతావరణం,సీట్లు లేక తమ బిడ్డలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. దళిత పిల్లలకు చదువే ఆస్తి ఆ ఆస్తిని కూడా లాక్కుంటే మేము ఎలా బతకాలి,మా పిల్లలు ఉన్నత విద్య చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని కలలు కన్నాం.ఇప్పుడు ఆ కలలు కళ్లముందే కూలిపోతున్నాయి అని పలువురు తల్లిదండ్రులు కన్నీటి స్వరంతో చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కోట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాలను తిరిగి ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు.గురుకులం పునఃప్రారంభమయ్యే వరకు తమ పోరాటం ఆగదని,ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తక్షణమే కోట ఎస్సీ గురుకులాన్ని పునఃప్రారంభించి,విద్యార్థులకు అదే ప్రాంగణంలో విద్య కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు,నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కోట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎస్సీ గురుకులాన్ని పునఃప్రారంభించాలని వారు మరోసారి డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు బహుజన యూత్ ఫోర్స్ నాయకులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే ధ్యేయం

ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి" సిహెచ్. బి ఎల్. స్వామి"






**చింతపల్లి జూలై 21 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. చింతపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీయూడబ్ల్యూజేఎఫ్‌కు చెందిన సుమారు 15 నుంచి 20 మంది పాత్రికేయులు ఏపీయూడబ్ల్యూజేలో సభ్యత్వం నమోదు చేసుకుని సంఘంలో చేరారు. నూతన సభ్యులను దుశ్శాలువాలతో సన్మానించి ఘనంగా ఆహ్వానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.బీఎల్. స్వామి మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు జిల్లాలో గతంలో సీనియర్ పాత్రికేయులకు ప్రభుత్వ రాయితీలు, ఇళ్ల స్థలాలు అందించడంలో ఏపీయూడబ్ల్యూజే కీలక పాత్ర పోషించిందన్నారు. పాత్రికేయుల సంక్షేమమే సంఘం ధ్యేయమని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వసుపరి దయానంద్ మాట్లాడుతూ, సీనియర్ పాత్రికేయులకు ప్రభుత్వం నుంచి లభించిన సంక్షేమ పథకాల వెనుక ఏపీయూడబ్ల్యూజే చేసిన కృషి ఎంతో ఉందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు మాట్లాడుతూ, చింతపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సతీష్ అందరినీ సమానంగా గౌరవిస్తూ కలుపుకుపోయే నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సంఘంలో చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నా వాటిని అందరం కలిసి పరిష్కరించుకోవాలి. అల్లూరి జిల్లాలో అతిపెద్ద జర్నలిస్టుల సంఘంగా ఏపీయూడబ్ల్యూజేకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చింతపల్లి మండలంలో ఒకటే సంఘం, ఒకటే యూనియన్ అనే భావనతో జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నూతన సభ్యుల గౌరవం, హక్కుల పరిరక్షణకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజేఎఫ్ నుంచి ఏపీయూడబ్ల్యూజేలో చేరిన కదుల్ల శ్రీనివాసరావు, గుర్రం సోమరాజు, వేములపూడి రామకృష్ణ, రీమల విద్యాసాగర్ మాట్లాడుతూ, సంఘం సేవా కార్యక్రమాలు, పాత్రికేయుల సంక్షేమంపై ఉన్న విశ్వాసంతోనే ఏపీయూడబ్ల్యూజేలో చేరామని తెలిపారు. సీనియర్ పాత్రికేయుల మార్గదర్శకత్వంలో సంఘ నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా అధ్యక్షుడు కె. ప్రభుదాసు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. కిషోర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పేయల శ్రీను, జిల్లా సంయుక్త కార్యదర్శి పాంగి సురేష్, గబ్బడ నాగేశ్వరరావు, తస్కండ్ల వరప్రసాద్, అచ్యుత రామయ్య, శివ, నరేష్, ప్రశాంత్, నాని తదితరులు పాల్గొన్నారు.

## జోన్--1 నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు

గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోంది

రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ "ఎం.వి.వి. ప్రసాద్"



**జూలై 21 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్--1లోనే కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన ప్రజల ఆకాంక్షలు, ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ తీసుకున్న ఈ నిర్ణయానికి ముఖ్యమంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో జిల్లాలు, జోన్ల విభజనలో తీసుకున్న నిర్ణయాల వల్ల గిరిజన ప్రాంత ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని అలాంటి పరిస్థితులను గుర్తించి, ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా అల్లూరి సీతారామరాజు జిల్లాను తిరిగి జోన్--1లో కొనసాగించేలా నిర్ణయం తీసుకోవడం గిరిజన ప్రజల ప్రయోజనాలను కాపాడే చర్య అని అన్నారు అదేవిధంగా, గిరిజనుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైన జీవో నెం.3 అంశంపై కూడా ముఖ్యమంత్రి అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని. ఈ సమస్యకు శాశ్వత, చట్టబద్ధమైన పరిష్కారం కనుగొనే ఉద్దేశంతో గిరిజన సంఘాలు, గిరిజన పెద్దలు, ప్రజాప్రతినిధులు, మేధావులు మరియు సంబంధిత వర్గాల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయడం ఆయన గిరిజనుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. జీవో నెం.3 అమలుకు ఎలాంటి చట్టపరమైన, రాజ్యాంగబద్ధమైన ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలి, గిరిజన యువతకు న్యాయం జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు రాకుండా ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై గిరిజన సమాజం నుంచి నేరుగా సూచనలు, సలహాలు స్వీకరించేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సమావేశానికి ఆహ్వానించడం అభినందనీయం అన్నారు గిరిజన ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలనే ప్రభుత్వ వైఖరి ప్రజాస్వామ్యానికి అద్దం పడుతోందిని. గిరిజనుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ అవకాశాలు మరియు అభివృద్ధి విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వారికి మేలు చేసే విధంగానే ఉంటుందనే పూర్తి విశ్వాసం ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా మరోసారి గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణ మరియు ప్రజల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతులు రైతు సేవా కేంద్రంలో క్రాప్ బుకింగ్ చేయించుకోవాలి. వ్యవసాయ అధికారి రామమ్మ





**మాచవరం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** రైతులు రైతు సేవా కేంద్రంలో క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామమ్మ కోరారు. మంగళవారం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతులకు పంటల బీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రామ మాట్లాడుతూ ప్రతి కౌలు దారులు రెవిన్యూ అధికారులు జారీ చేసే కౌలు గుర్తింపు కార్డు పొందాలని ఆమె సూచించారు అలాగే పంట వేసిన ప్రతి రైతు పంట బీమా పథకం కోసం మీసేవ లేదా సిఎస్సి సెంటర్లో నమోదు చేసుకోవాలన్నారు. ఇాౖాా×మీా లో నమోదు కాబడిన మోసాదులో మాత్రమే ఎరువులు పొందవలన్నారు ఈ కార్యక్రమాల్లో వి ఏ ఏ జానీ భాష బీహెచ్ఏ సాగర్ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు ముందుగా పిన్నెల్లి గ్రామంలో రైతులు వేసిన పలు రకాల పత్తి పంటలను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా రైతులకు పలు వ్యవసాయ సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు

## యర్రగొండపాలెంపై డ్రోన్ నిఘాలి

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

మద్యం సేవించినా...పేకాట ఆడినా తప్పని చర్యలు

కాలేజీలు,పాఠశాలల వద్ద ర్యాగింగ్‌పై ప్రత్యేక నిఘా



**యర్రగొండపాలెం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు యర్రగొండపాలెం పోలీసులు డ్రోన్ నిఘాను ముమ్మరం చేశారు.పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బహిరంగ ప్రదేశాలు, సున్నిత ప్రాంతాలపై డ్రోన్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట నిర్వహించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించే ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే కాలేజీలు, పాఠశాలల పరిసరాల్లో ర్యాగింగ్, విద్యార్థుల మధ్య గొడవలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా యర్రగొండపాలెం ఎస్సై ఎం. దేవకుమార్ మాట్లాడుతూ, డ్రోన్ నిఘా ద్వారా అసాంఘిక కార్యకలాపాలను సమర్థంగా నియంత్రించడమే లక్ష్యమన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించి అనుమానాస్పద ఘటనలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## వైఎస్సార్సీపీ మాజీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు కుమారుడు హఠాత్ మరణం..!

కుటుంబ సభ్యులకు పరామర్శించిన పాడేరు ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు "మత్స్యరాస విశ్వేశ్వర రాజు"





**జూలై 21 (అఖండ భూమి న్యూస్):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యూరు మండలం మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు(హుసేన్) కుమారుడు జల్లి పవన్ కుమార్ మంగళవారం మధ్యాహ్నం హఠాత్తుగా ప్రాణాలు కోల్పోయారు, ఈ మరణ వార్త తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు హుటాహుటిన కొయ్యూరు మండలం బకులూరు గ్రామంలో చేరుకుని పవన్ కుమార్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, అతి చిన్న వయసులో కుమారుడు కోల్పోయి దుఃఖంతో ఉన్న జల్లి బాబులు కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పి ప్రగాఢ సంతాపం తెలిపారు, ఈ పరామర్శ కార్యక్రమం లో మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ జైతి రాజులమ్మ, పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి కుందేరి రామక్రిష్ణ, సీనియర్ నాయకులు జోగిరాజు, అరికట్ల అంజి, తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా అన్నా క్యాంటీన్లో పయ్యావుల ప్రసాద్ జన్మదిన వేడుకలు





**యర్రగొండపాలెం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద పుల్లలచెరువు మండల టీడీపీ మాజీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు జన్మదినం సందర్బంగా టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా నియోజకవర్గ టీడీపీ నాయకులు శాలువాలు వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నా క్యాంటిన్ లో పేదలకు ఉచితంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు ,శెనగ నారాయణ రెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి,సత్యానారాయణ గౌడ్, కేశనపల్లి మల్లికార్జున రావు, నెమలిపురి. సురేష్ నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అనుమానాస్పద మృతి.. భర్తే హత్య చేశాడంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ!




**నెల్లూరుజిల్లా కోట మండలం ఉనుగుంటపాలెం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** కోట మండలం ఊనుగుంటపాళెంలో గిరిజ(27) అనే వివాహిత ఇంట్లోనే అనుమానాస్పద స్థితిలో మృతి. మద్యానికి బానిసైన భర్త శేఖర్ వేధింపులతో ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండగా, మంగళవారం కూడా తీవ్రస్థాయిలో ఘర్షణ. గిరిజ మృతదేహం వద్ద ఉరి వేసిన విధంగా వేలాడుతున్న చీర కత్తిరించియుండడం, ఒంటి మీద గాయాలు ఉండడంతో భర్తే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణ. పరారీలో భర్త శేఖర్... కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు. పోస్ట్‌మార్టం నిమిత్తం కోట సామాజిక ఆరోగ్య కేంద్రానికి మృతదేహం తరలింపు

## నాటు సారా తయారీదారుడిపై పీడీ యాక్ట్



**గోకవరం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం తిరుమలాయపాలేనికి చెందిన అల్లి శ్రీను అనే నాటు సారా తయారీదారుడిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు కోరుకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస బాలాజీ మంగళవారం తెలిపారు. శ్రీను చాలాకాలంగా సారా తయారు చేస్తూ పలుమార్లు పట్టుబడ్డా తీరు మార్చుకోకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. మండలంలో ఎక్కడైనా సరే నాటు సారా కాసినట్టు కానీ అమ్మినట్టుగానే తెలిసినచో కఠినమైన చర్యలు ఉంటాయని వాళ్ల మీద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు

## శృంగవరం, ఎం.బెన్నవరం పంచాయతీల్లో పర్యటించిన డి ఎల్పిఓ



**నాతవరం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం శృంగవరం, ఎం.బెన్నవరం గ్రామపంచాయతీల్లో నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి టీ.కొండలరావు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో వ్యర్థాల సేకరణ, తడి పొడి చెత్త వేరు చేయడం, కంపోస్ట్ తయారీ ప్రక్రియ, నిర్వహణ విధానాలను పరిశీలించారు. సంపద తయారీ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి గ్రామ పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అలాగే కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రతిరోజూ చెత్త సేకరణ చేపట్టడం, తడి వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారీని ప్రోత్సహించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి రీసైక్లింగ్కు పంపించడం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం,రాజుపాలెంలో ఏవో సుధామాధురి ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది'





**కిర్లంపూడి, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని రామకృష్ణాపురం,రాజుపాలెం గ్రామాల్లో సోమవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో సుధా మాధురి మాట్లాడుతూ జూలై 19న ఏలేరు కాలువ ద్వారా సాగునీరు విడుదలైనందున రైతులు త్వరగా దమ్ములు పూర్తి చేసుకుని,ఆకుమడి,నారు వేసిన వారు ఆలస్యం చేయకుండా నాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంట బీమా చేయించుకోవాలని కోరారు.అలాగే పంటలకు అవసరమైన ఎరువులను యాప్ ద్వారా ముందుగానే బుక్ చేసుకోవాలని సూచించారు.అనంతరం ఇప్పటికే వేసిన వరి పంటలను పరిశీలించి,రైతులకు పలు సాగు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మూర్తి,వీఏఏ పార్వతి,సింహాద్రి తదితరులు,రైతులు పాల్గొన్నారు.

# పంటల బీమా గడువులోపు నమోదు తప్పనిసరి

జూలై 31లోపు ప్రీమియం చెల్లించాలని రైతులకు సూచన

పొలం పిలుస్తుంది'లో గ్రామసభలు..ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం

యూరియా కొనుగోలు ఇకపై ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే



**యర్రగొండపాలెం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు సోమవారం మండలంలోని వీరభద్రపురం, మొగుళ్లపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కే. నీరజ మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు తప్పనిసరిగా పంటల బీమాలో నమోదు చేసుకోవాలని సూచించారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద ప్రతి పంటకు ఎకరానికి రూ.2,100 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో కంది పంటకు ఎకరానికి రూ.430, మినుము పంటకు రూ.205, ఎండుమిరపకు రూ.4,500 ప్రీమియం నిర్ణయించినట్లు చెప్పారు. ప్రీమియం చెల్లించేందుకు జూలై 31 చివరి తేదీ అని, సమీపంలోని మీ సేవ లేదా కామన్ సర్వీస్ సెంటర్లలో నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని, ప్రకృతి వైపరీత్యాల నుంచి ఆర్థిక భద్రత కోసం పంటల బీమా ఎంతో అవసరమని వివరించారు.ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ఆదేశాల మేరకు యూరియా, డీఏపీ ఎరువులను ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా తగినంతగా అందుబాటులో ఉందని, ఎలాంటి కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు దీర్ఘకాలిక పంటల కంటే స్వల్పకాలిక, తక్కువ నీటితో సాగయ్యే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం అధికారులు రైతులు సాగు చేసిన ప్రతి పంటను పరిశీలించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# డ్వాక్రా " వి. ఒ. ఎ" చదరం వెంకటలక్ష్మి పోర్జరీ సంతకాలతో ఆర్థిక లావాదేవీలు బాగోతం

పట్టించుకోని అధికార్లు




**గోకవరం జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఎంతో ప్రతిష్ఠాత్మకమైన విధి విధానాలతో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పేదరికానికి దిగువున ఉన్న పేద కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకొనేలా ఒక ప్రక్క ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ రాష్ట్రంలో "యస్. హెచ్ . జి" ల ద్వారా కోట్లాది రూపాయలను మహిళల ఖాతాల్లో జమచేసి వారియొక్క పురోగతిని దృష్టిలో పెట్టుకుని వారి ఆర్థిక, సాంఘిక, అసమానతలు తొలగించి ప్రతీ పేద మహిళా తన కుటుంబాన్ని ఆర్థికంగా తీర్చుదిద్దుకోవాలనే ప్రభుత్వ ఆలోచనను ప్రక్కన పెట్టి "వి. ఒ ఎ" చదరం వెంకటలక్ష్మి గుమ్మల్లదొడ్డి "గవరపేట " మహిళా లబ్ధిదారులను బెదిరిస్తూ, మానసికంగా వేదిస్తూ,మహిళా గ్రూపు సమావేశం, సభ్యుల అంగీకారం, తీర్మానాలు లేకుండా వారి సంతకాలను పోర్జరీ చేసి గ్రూపు సభ్యుల ప్రమేయం లేకుండా ఆమె ఇష్టానుసారంగా వారి ఖాతాలను బ్లాకు చేయించడం, వారిని బెదిరించి డబ్బులు గుంజడం, ఎవరైనా గ్రూపులో సభ్యులు నిలదీస్తే వారిని గ్రూపులోనుండి తీసివేయడం లేదా వారంతటా వారే గ్రూపునుండి బయటకు వెళ్లిపోయేలాగా మానసిక ఒత్తిడికి గురిచేయడం లాంటి జరుగుతున్నాయని పలువురు డ్వాక్రా గ్రూపు సభ్యులు వాపోయారు. గ్రూపు సభ్యుల ఖాతాలను బ్లాకు చేయడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతరత్రా ఆర్థిక లావాదేవీలను జరుపుకోలేక అనేక ఇబ్బందులకు గురియ్యామని, చివరకు కోరుకొండ యూనియన్ బ్యాంకు ను సందర్శించి వారి గోడు బ్రాంచ్ నేనేజరు రాజేంద్రప్రసాద్ గార్కి ఆమె చేస్తున్న అకృత్యాలను డ్వాక్రా గ్రూపు మహిళా సభ్యులు వివరించి బ్లాకైనా వారి వారి ఖాతాలను పునరుద్దరించాలని బాధిత డ్వాక్రా మహిళలు వేడుకున్నారు. ఈ విషయాలను గోకవరం "యస్. హెచ్. జి " డ్వాక్రా అధికారులు మేల్కొని తగు విచారణ జరిపి పోర్జరీల బాగోతం బయట పెట్టి ఇబ్బందులు పడుతున్న గుమ్మల్లదొడ్డి "గవర పేట" డ్వాక్రా మహిళా సంఘాలకు న్యాయం చేయాలని, చదరం వెంకటలక్ష్మి బారినుండి కాపాడాలని, ఆమెను "వి. ఒ. ఎ " గా కొనసాగకుండా ఆమె ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని డ్వాక్రా మహిళలు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో బీశెట్టి వరలక్ష్మి (గ్రూపు ప్రెసిడెంట్), అనుపోజు సరస్వతి (సెక్రటరీ ), ఆదారి మంజు, సూరిశెట్టి నాని, అబ్బిరెడ్డి చిన్ని (గ్రామ ఉపసర్పంచ్), సూరిశెట్టి రామారావు, సూరిశెట్టి సంధ్యా, సూరిశెట్టి మహాలక్ష్మి తదితర బాధిత డ్వాక్రా గ్రూపు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఫసల్ బీమా, సాగు సూచనలు






**చెరుకుపల్లి, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు మరియు ఆరుంబాక గ్రామాల్లో నిర్వహించిన "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వీ.ఎ. ఫారుక్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అనేక రైతులు, గ్రామ నాయకులు మరియు వ్యవసాయ సంబంధి వర్గాలు ప్రత్యక్షంగా హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి వీ.ఎ. ఫారుక్ మాట్లాడుతూ, ప్రస్తుతంలో ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్న ఎల్-నినో కారణంగా ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని, దీంతో పంటలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గమనించాల్సి ఉన్నదన్నారు. ప్రత్యేకంగా వరి మరియు ఇతర నోటిఫైడ్ పంటల దిగుబడులపై శీఘ్రపరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**రైతులకు ముఖ్య సలహాలు:** ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (గ్వీఖీడ్) క్రింద పంటల భీమా తప్పకుండా చేసుకోవాలని సూచించారు. రైతు వాటా రూపంలో మాత్రమే ప్రీమియం చెల్లిస్తే, మిగిలిన భీమా రుసుమును ప్రభుత్వం భరించనున్నదని వివరించారు. భీమా రుసుము, నమోదు విధానం సంబంధించి పూర్తి సమాచారం కోసం ప్రతి గ్రామంలోని రైతు సేవా కేంద్రాలు (ాాజ), సంబంధిత బ్యాంకులు లేదా కామన్ సర్వీస్ సెంటర్లు (జూజ) ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొనిన నిపుణులు: ఎరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ ఖ. అచ్యుత రాజు, బాపట్ల ఉప్పు నీటి పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీ మృదుల, వార్పూవీణూ సాగు, వరి నారు మడు (**paddy bunds**/నెరవేర్పు) తదితర వ్యవసాయ నిర్మాణాలను పరిశీలించి, రైతులకు తగిన విధంగా భూమి సంరక్షణ, నీటి వినియోగ తగ్గింపు, వరి సాగు పద్ధతులపై పరిశీలనాత్మక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు వ్యవసాయ విభాగ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు: కావూరు సొసైటీ ప్రెసిడెంట్ మండవ తాతాజీ, వ్యవసాయ విస్తరణ అధికారి బీడీ రామకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకుడు జి. పృథ్వీరాజ్ మరియు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది "అభ్యుదయ రైతులు పాల్గొన్నారు".

మహత్తర సూచన: రైతన్నశ్రేత్యులు తమ పంటల భద్రత కోసం వెంటనే తమ గ్రామ రైతు సేవా కేంద్రాలు లేదా సంబంధిత బ్యాంకు/సి.ఎస్.సి కేంద్రాలను సంప్రదించి భీమా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని నిర్వాహకులు మళ్లీ విజ్ఞప్తి చేశారు.

## నల్లసాయి కుటుంబానికి అండగా రాధా--రంగా మిత్రమండలి-- న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని భరోసా



**ఆలమూరు, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల రావులపాలెంలో చోటుచేసుకున్న నల్లసాయి హత్య ఘటన నేపథ్యంలో ఆంధ్ర--తెలంగాణ ఎరాధా--రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్లపాలెం బుజ్జి మృతుడు సాయి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా కాళ్లపాలెం బుజ్జి మాట్లాడుతూ, రాధా--రంగా మిత్రమండలి కులాలకు, మతాలకు అతీతంగా సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఎలాంటి అన్యాయం జరిగినా బాధితుల పక్షాన నిలబడి పోరాడటం తమ బాధ్యత అని పేర్కొన్నారు.నల్లసాయి హత్య ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఈ క్లిష్ట సమయంలో రాధా--రంగా మిత్రమండలి వారి వెంట ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాధా--రంగా మిత్రమండలి కొత్తపేట నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఆకుల నాగన్న, కడియం మండల అధ్యక్షుడు నాగవరపు బాబి, కొత్తపేట జనసేన నాయకులు అంబటి కిషోర్, గేడే వెంకటేష్, ఆలమూరు యువజన అధ్యక్షుడు సూధ తేజ, కొడమంచిలి హరీష్, అలాగే పలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న తుమ్మలపల్లి రమేష్

డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మందికి అన్నదానం



**కాకినాడ జిల్లా జూలై 21 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి భోజనం అందజేశారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గాది నాగరాజు, పులి ప్రసాద్, టాటా శ్రీను, డ్రిల్ మాస్టారు, కొలమూరు బుజ్జి, గోకేడ పండు జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలి

ఈ నెల 24 లోగా ముఖ్యమంత్రి ఇచ్చినహామీలు నెరవేర్చాలి

ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి "సాగిన చిరంజీవి"



**చింతపల్లి అల్లూరి జిల్లా జూలై 21 (అఖండ భూమి న్యూస్):** తమపై తప్పుడు కేసులకు భయపడేది లేదనీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన జీవో నెంబర్ త్రీపై ప్రత్యామ్నాయ జీవో జులై 24 లోగా అమలుకు ఉత్తర్వులు ఇవ్వవలసిం దేనని ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. మంగళవారం ఆదివాసీ గిరిజన సంఘం నాయుయకులు నిర్వహించిన విలేకర్ ల సమావేశం లో సాగిన చిరంజీవి మాట్లాతూ అల్లూరి జిల్లా పాడేరులో జరిగిన జూలై 17 చలో పాడేరు మహాధర్నాలో కొందరు నేతలు చేసిన ఆవేశపూరిత వ్యాఖ్యలపై జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రకటించి, ఇప్పటికే 18 మందిపై కేసులు నమోదు చేశారన్నారు. ఈ కేసులన్నీ తప్పుడు కేసులేనని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులు.. ప్రజల ఆస్తులే వాటిని ధ్వంసం చేయడం మా ఉద్యమ విధానం కాదని అయినా, పాడేరు వస్తున్న ఆదివాసీ ప్రజలను ఉదయం నుంచి కావాలని పోలీసులు ఇబ్బందులు కల్పించడం, కొత్త పోలీస్ అవుట్‌పోస్టులు పెట్టి తనిఖీలు చేసి జూలై 17 మహాధర్నాకు రాకుండా అడ్డుకోవడం దారుణమని తెలిపారు జూలై 17 న మహా ధర్నాకు,నిరసనకు అనుమతి కోరి దరఖాస్తు చేశామని. మైక్ పర్మిషన్ కోసం చలన కూడా తీశామన్నారు. చివరి నిమిషం వరకు అనుమతి ఇస్తామని చెప్పడంతో వేలాది మంది ఆదివాసీ ప్రజలు శాంతియుతంగా పాల్గొన్నారని. అయినా ప్రభుత్వం ఉద్యమ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి, రోడ్లు బ్లాక్ చేశారని, అనుమతి లేదని, పోలీసు విధులకు అడ్డంకి కలిగించారని అప్పుడు కేసులు పెట్టిందన్నారు. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని. బాక్సైట్, హైడ్రో ప్రాజెక్టుల్లో అక్రమ సర్వేలు చేసిన వారిపై,1/70 చట్టం ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయడానికి శ్రద లేని ప్రభుత్వం...ఆదివాసీ ఉద్యమానికి మద్దతు ఇచ్చే ఆదివాసీ ఉద్యమకారులను ఉద్యోగులను తప్పుడు కేసులు పెట్టడానికి చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాని అన్నారు . ఆదివాసీ ఉద్యమంలో డ్రోన్ ఉపయోగించడం తప్పని చెప్పి సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్లను పోలీసులు వేధించడాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ మండల కమిటీ సభ్యులు రాంబాబు పి బాలకృష్ణ వంతల రాజేశ్వరరావు పంచాయతీ అధ్యక్షులు పాల్గొన్నారు



అఖండ భూమి

బుధవారం 22-07-2026

# కాకరపాడు నుండి, కొయ్యూరు వరకు డబల్ రోడ్డు నిర్మించాల్సిందే!

## భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి "ఉల్లి సూరిబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 21 అఖండ భూమి :** ఏదో చేస్తారనుకుంటే మరి ఏదో చేస్తున్నట్లు కొయ్యూరు, కాకరపాడు రహదారి పరిస్థితి తయారైనట్లుందని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు విమర్శించారు. మంగళవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో సిపిఐ బృందంతో కలసి సూరిబాబు మాట్లాడుతూ కాకరపాడు నుండి కొయ్యూరు వరకు విశాలవంతమైన ( డబల్ రోడ్డు) రహదారి నిర్మిస్తామని ప్రగల్బాలు పలికి ఆర్ అండ్ బి బోర్డుని ఆనుకొని ఆక్రమణకు గురైన స్థలాలను కొలిచి న అధికారులు నేడు పాత రోడ్డుపైనే మళ్లీ రోడ్డు వేయడం సమంజసం కాదన్నారు. దీంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు ఎప్పటిలాగే గురయ్య పరిస్థితి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. ఏజెన్సీలో అన్ని మండల కేంద్రాలకు డబల్ రోడ్లు ఉన్నప్పటికీ ఒక్క కొయ్యూరుకు మాత్రమే సింగిల్ రోడ్డు ఉండడంతో ప్రయాణికుల రద్దీ పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఒత్తిడికి తలొగ్గి పాత రోడ్డుపై కొత్తగా రోడ్డు నిర్మిస్తున్నారా అని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో అదే రోడ్డుకు ప్యాచ్ వర్క్ లక్ష రూపాయలు వ్యర్చించి నిర్మించాలని అదే రోడ్డుపై మరల రెండు కోట్ల 10 లక్షల రూపాయలతో రోడ్లు నిర్మించడం వల్ల ప్రజలకు ప్రయాణికులకు ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి కాకరపాడు నుండి కొయ్యూరు వరకు డబల్ రోడ్డు నిర్మించి మధ్యలో ఉన్న రెండు వంతులను నిర్మించి ప్రజల కష్టాలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు శివలంక కొండల రావు, గిరిజన సమైక్య అల్లూరు జిల్లా అధ్యక్షుడు దర్శి సతీష్, మాదల సత్యనారాయణ పాల్గొన్నారు.

# మిరప పంట లో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం

## యర్రగొండపాలెం అఖండ భూమి.





**(అఖండ భూమి న్యూస్):** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం రైతు సేవా కేంద్రం లో ఉద్యాన రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాస్త్రవేత్త ఆర్.వి.ఎస్.కే. రెడ్డి మాట్లాడుతూ మిరప సాగు చేసే రైతులు రక్షక పంటగా జొన్న లేదా సజ్జ వంటి వాటిని చేను చుట్టూ రెండు లేదా మూడు వరసలు విత్తుకోవాలని తద్వారా రసం పీల్చు పురుగులఉధృతిని అరికట్టవచ్చని తెలిపారు. బులుగు రంగు మరియు పసుపు రంగు జిగురుఅట్టలను ఎకరాకు 40 చొప్పున పంట కంటే ఎత్తులో పెట్టుకోవడం ద్వారా తెల్ల దోమ మరియు తామర పురుగుల ఉధృతిని తగ్గించుకోవచ్చని సూధచించారు. కొత్తగా నాటిన మిరపలో ఫిప్రోనిల్ గుళికలను ఎకరాకు 8 కేజీల చొప్పున చల్లుకోవడం ద్వారా తామర పురుగును 45 రోజుల వరకు పంటకు ఆశించకుండా నివారించుకోవచ్చని తెలిపారు. బవేరియా బాసియానా లేదా వర్టిసీలియం లెకాని లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున 5 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పిచికారి చేయడం ద్వారా తామర పురుగును నియంత్రించవచ్చని తెలిపారు. 10000 పి.పి.ఎమ్ వేపనూనె 2 మి.లీ లీటరు నీటికి చొప్పున కలిపి పురుగు మందుతో కలుపుకొని పిచికారి చేయడం ద్వారా తామర పురుగును సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించాలి మరియు సూక్ష్మ పోషకాలు ప్రాధాన్యం గుర్తించి ఎక్కువగా వాడాలని తెలియ జేశారు. ఉద్యాన శాఖ అధికారి పి ఆదిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో వలన వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి కాబట్టి రైతులు డ్రిప్ ఇరిగేషన్ తప్పనిసరిగా వాడుతూ, మల్చింగ్ వాడాలని, డ్రిప్ ద్వారా ఎరువులు ఇవ్వడం వంటి పద్ధతులను అవలంబించాలని కోరారు. రైతులు మిరప కు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటలు, పండ్లతోటలు పెంచాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెదురు సాగు కు కూడా రాయితీ ఇస్తున్నామని, అన్ని మండలాల్లో అన్నీ గ్రామాల్లో పర్యటించి రైతులకు ఎల్ నినో గురించి మరియు పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో యర్రగొండపాలెం మండలం గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# ప్రత్తి పంట వేసిన ప్రతి రైతు 24 లోపు భీమా చేయుంచుకోవాలి

## యన్. మోహన్ రావు ఏ డీ ఏ





**గుంటూరు ( ఎబి నెట్వర్క్ )** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థ (ఆత్మా) వారి ఆధ్వర్యంలో రైతులకు పొలంపిలుస్తోంది కార్యక్రమం మరియు పూర్వ అభ్యాసన శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి. వెంకటేశ్వర రావు పి. డి (ఆత్మ ), యన్. మోహన్ రావు సహాయ వ్యవసాయ సంచాలకులు, గుంటూరు వారు, ఖఖఖ సైంటిస్ట్ డా.మనోజ్ మరియు మండల వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం హాజరైనారు. మనోజ్ సైంటిస్ట్ గారు ప్రత్తి పంటలో యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించడం జరిగింది.ప్రత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. బుట్టలు పెట్టిన తర్వాత మూడు రోజులు వరుసగా రోజుకి ఎనిమిది నుంచి పది పురుగులు పడినచో ఎకరానికి ఒక లీటరు వేప నూనెను పిచికారి చేయాలని తెలియజేశారు.తామర పురుగులు మరియు పేను బంక నివారణకు వేప నూనె ఒక లీటర్ నీటికీ 5 మిల్లీ. లీ చొప్పున పిచ్చికారి చేసుకోవాలి. అదేవిధంగా రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఉన్న ఎడల ఎసిఫేట్ 1.5 గ్రా పర్ లీటర్ వాటర్ లేదా ఎసిటమిప్రీ డ్ 0. 2 గ్రామ్ పర్ లీటర్ వాటర్ పిచ్చికారి చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జి. వెంకటేశ్వరరావు పి. డి. (ఆత్మ ) మాట్లాడుతూ జీవన ఎరువులను ఎక్కువ వాడటం వాళ్ళ భూసారం పెరుగుతుంది అని తెలియజేశారు. రైతులు వేరుకుళ్ళు, ఎండు తెగుళ్ళ నివారణకు 90 కేజీల పశువుల ఎరువు,10 కేజీల వేప పిండి,రెండు కేజీల,ట్రైకోడార్మా విరిడిని బాగా కలిపి ఒక చెట్టు కింద ఉంచి దానిపై గోనె సంచులను దానిపై ఉంచి నీటిని దానిపై చిలకరించాలి. ఈ విధంగా ఒక వారం రోజులు చేసిన తర్వాత దానిపై తెల్లని బూజు లాగా వస్తుంది. ఈ విధంగా వచ్చిన తరువాత ప్రధాన పొలం నందు కొంచెం తేమ ఉన్నప్పుడు చిమ్ముకోవాలని తెలిపినారు. ఈ విధంగా చేయడం వలన ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగుళ్ల నివారించుకోవాలని తెలిపినారు. అదేవిధంగా యన్. మోహన్ రావుగ మాట్లాడుతూ ... రైతు సోదరులకు ముఖ్య గమనిక:ఖరీఫ్ 2026 పంట బీమా ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, కరువు, తుఫానులు వంటి కారణాలతో పంట నష్టపోయినప్పుడు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయబడుతోంది.మరియు ప్రత్తి పంటకు వతావరణ ఆధారిత పంటల భీమా అమలు చేయబడుతుందని తెలిపారు, ముఖ్యంగా ప్రత్తి పంటకు ఆఖరు తేదీ 24 -7-26 వ తారీకు, ఆలోపు ఎకరానికి రూ.1900/- లు కట్టి భీమా లో చేరవచ్చునని తెలిపారు.

ఈ సంవత్సరం బీమా చేయించుకోగల పంటలు:

వరి ఎర్ర మిరప మినుము

పత్తి రైతు చెల్లించాల్సిన బీమా ప్రీమియం (ఎకరానికి):

వరి -రూ.800

ఎర్ర మిరప - రూ.2700

పత్తి - రూ.1,900

మినుము - 200 లు

బీమా నమోదు చివరి తేదీలు: వరి - 15 ఆగస్టు 2026

ఎర్ర మిరప -- 31 జూలై 2026

మినుము - 31 జులై 2026

పత్తి -- 24 జూలై 2026

పంట బీమా వల్ల కలిగే ప్రయోజనాలు: ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే ఆర్థిక సహాయం.

**రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా.**

పంట సాగు కొనసాగించేందుకు తోడ్పాటు. చివరి రోజు వరకు వేచి ఉండకండి. ఈరోజే మీ గ్రామాలలోని రైతు సేవా కేంద్రంను సంప్రదించి పంట బీమా నమోదు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా మండల వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎల్ ని నో ప్రభావం రైతుల పై పడకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని సూచించారు. ఆరుతడి పంటలు వేసుకోవాలని, మిల్లెట్స్ పంటలు వేసుకోవాలని,వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, నీటి వినియోగ సామర్థ్య పెంపు, రైతులకు సాంకేతిక సలహాలు అందించే చర్యలను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం చేపట్టడం వలన వాతావరణ ప్రభావానికి తట్టుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా పంట పెట్టుబడి ఖర్చు తగ్గించి, రైతు ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు ఆచార్య యన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడానికి కృషి చేస్తామన్నారు. సంప్రదాయ పంటలతో పాటు అధిక లాభదాయక పంటలు,విలువ ఆధారిత వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు హార్టీ కల్చర్ ఆఫీసర్ సుజాత గారు మిరప పంటలో తెదుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు,ఈ కార్యక్రమంలో, ఆదర్శ రైతులు అన్ని గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు ఏ.ఈ.ఓ లు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించడమే లోకేశ్ లక్ష్యం : ప్రత్తిపాటి





### రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాల్ని లోకేశ్ కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా తీర్చిదిద్దారు.

### విద్యార్థులకు ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చినా, ఎప్పుడైనా నా ఇంటికి రావచ్చు

### ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించి, విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు, నైట్ డ్రస్సులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించాలన్న లక్ష్యంతోనే నారా లోకేశ్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారని, ఆయన ఆశయాన్ని నిజం చేసేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు బాగా కష్టపడాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పట్టణంలోని ఎస్సీ బాలుర సంక్షేమ వసతిగృహాన్ని పరిశీలించిన ఆయన.. విద్యార్థులకు ప్రభుత్వం అందించిన దుప్పట్లు, భోజన ప్లేట్లు, నైట్ డ్రస్సుల్ని స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన.. వసతిగృహంలో, పాఠశాలల్లో ఏమైనా సమస్యలున్నాయా. ఉపాధ్యాయులు మీతో ఎలా ఉంటున్నారని ప్రశ్నించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదవాలి..**

ఏపీ విద్యార్థులు, యువత మేధస్సును ప్రపంచం గుర్తించేలా చేయాలన్న గొప్ప లక్ష్యసాధన దిశగా లోకేశ్ విద్యా శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్ని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా అభివృద్ధి చేశారని, విద్యాభోధనతో పాటు.. యూనిఫామ్, పుస్తకాలు, భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు సహా ప్రతి చిన్న అంశాన్ని లోకేశ్ ప్రత్యేకంగా గమనిస్తున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, వారి కలల్ని నిజం చేసే దిశగా విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి, మంచి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలో విద్యనభ్యసించే విద్యార్థులకు ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చినా, ఎప్పుడైనా తన ఇంటికి రావచ్చని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ప్రభుత్వ విద్యాలయాలు, వసతిగృహాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, వార్డెన్లపైనే ఉందని, వారి నిర్లక్ష్యం, అజాగ్రత్తల వల్ల చిన్నారులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఉపేక్షించనని ఈ సందర్భంగా ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బ్రహ్మయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తుపాకుల అప్పారావు, ముల్లా కరిముల్లా, పిల్లి లెనిన్, గెరా రాము, పిల్లి మాణిక్యాలరావు, జాషువా, పిల్లి ధనలక్ష్మి, చిన్న బాబు, మైల గణేష్, రాంబాబు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో జులై 24న మెగా పేరెంట్స్ డే

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి ఆహ్వానం



**జగ్గంపేట, జూలై 21: అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్:** కిర్లంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంయుక్తంగా ఈనెల 24న నిర్వహించే "మెగా పేరెంట్స్ డే" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆళ్ల బాబులు ఆహ్వానించారు.రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి వచ్చి విద్యార్థులను ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కలుపుతూ స్కూళ్లు, కళాశాలల అభివృద్ధికి మెగా పేరెంట్స్ డే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న విద్యా రంగ సంస్కరణలు, తల్లికి వందనం వంటి పథకాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు,ఆళ్ల శ్రీమన్నారాయణ, ప్రిన్సిపల్ వై కాంచనమాల, ఎం సుందరయ్య, వెంకటేశ్వరావు, మూర్తి, హైస్కూల్ హెచ్ఎం పి రమణి, ఎక్స్ అఫిషియో నెంబర్ దాడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ సిహెచ్ విద్యాసాగర్ తనయుడికి డిఎస్పీ సుంకర మురళీమోహన్ అభినందనలు.



**ఆలమూరు,జూలై 21(అఖండ భూమి న్యూస్):**ప్రతిష్టాత్మకంగా జరిగిన జేఈఈ మెయిన్స్ లో ఆలిండియా 1001వ ర్యాంకు సాధించడమే గాక ఏపీ ఎంసెట్ లో 99 వ ర్యాంకు సాధించిన రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ తనయుడు రుచిత్ సాయికి అభినందనలు వెల్లువెత్తాయి. దేశంలోనే ప్రసిద్ధి చెందిన మద్రాస్ ఐఐటీలో సీటు దక్కించుకున్న సాయి ని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్ అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ఆణిముత్యం లాంటి తనయుడు కలిగిన సిఐ విద్యాసాగర్ కు కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# కలుషిత నీరు, కోతుల బెడదపై క్షేత్రస్థాయిలో విచారణ

## ముఖ్యమంత్రి ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక ఫిర్యాదులపై ఎంపీడీవో విశ్వమోహన్ పరిశీలన




**తుగ్గలి, జూలై 21 (అఖండ భూమి న్యూస్):** గౌరవ ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికకు తుగ్గలి మండలంలోని పి.కొత్తూరు, రామకొండ గ్రామాల ప్రజలు చేసిన ఫిర్యాదులపై అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఎంపీడీవో కే. విశ్వమోహన్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు రాజు నాయక్, ముంతాజ్ బేగం ఆయా గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. పి.కొత్తూరు గ్రామంలో బోరు నీరు కలుషితమవుతోందని గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు నీటి నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారు. నివేదికలు వచ్చిన అనంతరం అవసరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం రామకొండ గ్రామంలో కొండ కోతులు, నల్ల కోతుల బెడదపై ప్రజలతో మాట్లాడి పరిస్థితిని పరిశీలించారు. కోతుల కారణంగా రైతులు, మహిళలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలకు నష్టం వాటిల్లుతోందని గ్రామస్తులు అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే. విశ్వమోహన్ మాట్లాడుతూ, అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసి కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పంట నష్టపరిహారం అంశంపై ప్రభుత్వానికి నివేదిక పంపించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# లెనిన్ మూవీ విజయం సాధించడంతో సక్సెస్ మీట్ లో మెమొంటో అందుకున్న తుల్లా సుఖిత్




**(అఖండ భూమి న్యూస్):** ఇటీవలే రిలీజ్ అయినా అక్కినేని అఖిల్ నటించిన లెనిన్ మూవీ ప్రేక్షకుల ఆదరణ పొంది ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే అయితే లెనిన్ మూవీ సక్సెస్ మీట్ సోమ వారం రాత్రి హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ఘన ంగా నిర్వహించారు ఈ సక్సెస్ మీట్ కి తూర్పుగోదావరి జిల్లా పంపిణీదారులు శ్రీనివాస మూవీస్ అధినేత జగ్గంపేట కు చెందిన తుల్లా సుకేత్ హాజరై నిర్మాత సినీ హీరో నాగార్జున లెనిన్ మూవీ హీరో అఖిల్ చేతుల మీదగా మేమంటో అందుకున్నారు ఈ సందర్భంగా సుకేత్ మాట్లాడుతూ అఖిల్ అక్కినేని చరిత్రలో గుర్తుండిపోయే సినిమా లెనిన్ అని అన్నారు మూవీలో ఆయన నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుందన్నారు ఈ మూవీలో ప్రేక్షకులు కొత్త అఖిల్ ని చూశారా అన్నారు అలాగే ముందు ముందు ఎన్నో ఘనవిజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు ఈ సక్సెస్ మీట్ లో ప్రముఖ హీరో నాగచైతన్య ప్రొడ్యూసర్ నాగ వంశీ ఉన్నారు.

# చంద్రబాబు అభివృద్ధి ఆలోచనలు..

# జగన్ విధ్వంస విధానాల మధ్య 'స్థానిక' పోరు : ప్రత్తిపాటి

అధికారంలోఉన్నప్పుడు జేట్యాక్స్ తో, ఇప్పుడు జేగ్యాంగ్ తో జగన్ పెట్టుబడిదారుల్ని అడ్డుకుంటున్నాడు.

అవినీతి మీడియా, పేటీఎం బృందంతో జగన్ సాగిస్తున్న విషప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదు.

చిన్న చిన్న విషయాల్ని గోరంతలు, కొండంతలుగా చూపుతూ, గొడ్డలిపార్టీ అభివృద్ధి నిరోధకశక్తిగా తయారైంది.

కూటమి శ్రేణుల ఐక్యత, ప్రజామద్ధతుతో వైసీపీ అభ్యర్థులు నామినేషన్ కే వెనుకాడాలి.

మైదవోలు, బుక్కాపురం గ్రామాల్లో రూ.23 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.










**చిలకలూరిపేట జూలై 21 (అఖండ భూమి న్యూస్):** జగన్.. వైసీపీనేతలు, వారి తొత్తుగా మారిన అవినీతి మీడియా, పేటీఎమ్ బృందం, చిన్నచిన్న విషయాల్ని కూడా గోరంతలు కొండంతలు చేస్తూ అభివృద్ధి నిరోధక శక్తులుగా వ్యవహరిస్తున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారంలో ఉన్నప్పుడు జే ట్యాక్స్ తో పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తల్ని భయపెట్టిన జగన్.. నేడు తన గోబెల్స్ ముఠా దుష్ప్రచారంతో పెట్టుబడిదారులు, పెట్టుబడుల్ని అడ్డుకుంటూ, చంద్రబాబు... లోకేశ్ ల కష్టాన్ని నీరుగార్చే ప్రయత్నాల్ని నిరంతరం కొనసాగిస్తున్నాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు.మంగళవారం యడ్లపాడు మండలం మైదవోలు, నాదెండ్ల మండలం బుక్కాపరం గ్రామాల్లో పర్యటించిన ప్రత్తిపాటి, స్థానిక నాయకులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. తొలుత బుక్కాపురంలో రూ.13 లక్షల సర్వశిక్షా అబియాన్ నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనచేసిన ప్రత్తిపాటి, అనంతరం మైదవోలులో రూ.10 లక్షలతో నిర్మించే బీసీ సామాజిక భవనానికి, ఎస్సీ, బీసీ శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రెండు గ్రామాల్లో ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు.

చంద్రబాబు అభివృద్ధి, జగన్ విధ్వంసం మధ్యే 'స్థానిక' పోరు కూటమిలో ప్రధాన పక్షమైన తెలుగుదేశం.. మిత్ర పక్షాలైన జనసేన, బీజేపీలతో ఉన్న మైత్రి బంధాన్ని మరింత బలపరుచుకోవాలని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే వ్యవస్థల పటిష్టతకే శ్రేణులు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రత్తిపాటి సూచించారు. అభిప్రాయబేధాలు.. మాట పట్టింపుల్ని పక్కన పెట్టి. మూడుపార్టీల శ్రేణులు ఐక్యంగా, సమిష్టిగా పనిచేస్తే గొడ్డలిపార్టీ శాశ్వతంగా కనుమరుగు అవుతుందన్నారు. జగన్ దృష్టి, ఆలోచనలు ఎప్పుడూ ప్రజల్ని, రాష్ట్రాన్ని ఎలా నాశనం చేయాలనే కోణంలోనే ఉంటాయని, ఈ వాస్తవాన్నిఇప్పటికే ఏపీ వాసులు గ్రహించారని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు అభివృద్ధికి, జగన్ విధ్వంసానికి మధ్య ఉన్నతేడా ప్రజలకు పూర్తిగా అర్థమైందని, త్వరలో జరిగే స్థానిక ఎన్నికలు ఈ రెండు అంశాల రెఫరెండంగానే ఉంటాయన్నారు. రెండేళ్లలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిందని, దాంతో వారి నమ్మకం, విశ్వాసం పెరిగాయన్నారు. ప్రజల మనసుల్లో కూటమిపార్టీలపై ఉన్న సానుకూలత, సదభిప్రాయాన్ని స్థానిక ఎన్నికల్లో శ్రేణులు గొప్ప విజయంగా మలచాలని ప్రత్తిపాటి సూచించారు. కూటమి శ్రేణుల ఐక్యతతో వైసీపీ అభ్యర్థులు నామినేషన్ వేయడానికే వెనకడుగు వేసే పరిస్థితులు రావాలన్నారు. కుట్రలు, కుతంత్రాలు తప్ప ప్రజలు, రాష్ట్రం గురించి ఆలోచించని వైసీపీకి ఎప్పటికీ ప్రజాదరణ లభించదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.మంత్రి నారాలోకేశ్ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి, సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని, వాటి ఫలితాలనే నేడు విద్యార్థులు అనుభవిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్ని తలదన్నేలా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంపై ఉపాధ్యాయులతో పాటు ప్రజలు గర్విస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నేతలు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ నాయకులు పోపూరి వెంకయ్య, రాఘవయ్య, సిలార్, గేర్ అశోక్, యేసు దాసు, సుభాని, మాడ శ్రీను, సింగయ్య, జయప్రసాద్, నక్క పోతురాజు, నక్క కోటేశ్వరరావు, భాస్కర్, వెంకటేశ్వర్లు, థామస్, ఇంకేశ్వరావు, గ్రామ నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో స్థానిక ఎన్నికల్లో టిడిపి పార్టీ పుంజుకునేనా!

## గందరగోళానికి గురవుతున్న తెలుగు తమ్ముళ్లు!

**కొయ్యూరు అల్లూరి జిల్లా జులై 21 అఖండ భూమి :** కొయ్యూరు మండలంలో తెలుగుదేశం పార్టీ స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు ఈసారైనా ప్రభంజనం సృష్టిస్తారా అని పలువురు అభిమానులు కార్యకర్తలు అయోమయ స్థితిలో కొట్టుమిట్టా డుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటికీ పాడేరు నియోజకవర్గం టిడిపి పార్టీలో అనేక సంవత్సరాలుగా అన్నిచ్చితి నెలకొనడంతో కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు. నియోజవర్గంలో ఎవరికి వారే యమునా తీరు అనే చందంగా గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ ముందుకు పోవడంతో పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలు పరిస్థితి మరింత అగమ్య గోచరంగా తయారవుతుంది. ఒకే పార్టీలో ఉన్నప్పటికీ ఒక వర్గం చేసిన పనికి మరో వర్గం వ్యతిరేకించడం ఒక వర్గానికి చెందిన నాయకులపై విమర్శలు వస్తే మరో వర్గం వారికి వెన్నుదన్నుగా నిలవడం వంటి చర్యలు నియోజకవర్గంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. పార్టీని బ్రతికించుకొని కంచుకోటల తయారు చేసుకుని అవకాశాలు పుష్కలంగా ఉన్నప్పటికీ గ్రూపు తగాదాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కాకుండా రోజురోజుకు మరింత క్షీణిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తమదే పైచేయి అన్నట్లు ప్రతి ఒక్కరు వ్యవహరిస్తున్నారు తప్ప పార్టీని ముందుండి నడిపించే బాధ్యత మాత్రం అంతగా ఎవరు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీకి నియోజకవర్గంలో బలమైన క్యాడర్ నాయకత్వం ఉన్నప్పటికీ నాయకులు మధ్య సఖ్యత లేకపోవడమే పార్టీ ఎదుగుదల లేకుండా ఉండిపోవడానికి ప్రధాన కారణమని పలువురు భావిస్తున్నారు. ప్రస్తుతం ఏజెన్సీలో జీవో నెంబర్ 3 1/70 చట్టం గురించి అన్ని ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై వైఎస్ఆర్సిపి రాజకీయ విమర్శలు చేస్తున్నప్పటికీ తెలుగుదేశం పార్టీలో ఒక్కరో ఇద్దరో మాత్రమే స్పందిస్తున్నారు తప్ప మిగిలిన తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందించకపోవడం చూస్తుంటే నాయకులు మధ్య సఖ్యత లేదు అనేదానికి ఇదే ప్రధాన ఉదాహరణ అని మరికొందరు భావిస్తున్నారు. ఇలాంటి పరిణామాలు బట్టి చూస్తే నియోజకవర్గంతో పాటు కొయ్యూరు మండలంలో కూడా స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఈసారైనా ప్రభంజనం సృష్టిస్తుందా లేక చతికిల పడుతుందా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# ద్రోణ స్కూల్ విద్యార్థి దాసరి లోకేష్‌కు 'షైనింగ్ స్టార్' అవార్డు

## సత్కరించిన ద్రోణ స్కూల్ యాజమాన్యం

## ముఖ్య అతిథిగా మండలం పెద్ద దాసరి తమ్మన్న దొర ...



**గోకవరం అఖండ భూమి న్యూస్ జూలై 21:** కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని గోకవరం ద్రోణ స్కూల్ విద్యార్థి దాసరి లోకేష్ మరోసారి నిరూపించాడు. పదో తరగతిలో 580 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన లోకేష్, రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక 'షైనింగ్ స్టార్ అవార్డు అందుకుని ద్రోణ స్కూల్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా ద్రోణ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో లోకేష్‌ను ఆయన తల్లిదండ్రులు దాసరి భాగ్యలక్ష్మి, వెంకట నాగేశ్వరావు సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొర ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని అభినందించారు.విద్యార్థి లోకేష్ మాట్లాడుతూ, ఈ విజయం వెనుక ద్రోణ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుల నిరంతర ప్రోత్సాహం, అలాగే తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భాను ప్రకాష్ మాట్లాడుతూ లోకేష్ రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు ద్రోణ స్కూల్‌లోనే విద్యాభ్యాసం చేశాడని, చదువులో ఎప్పుడూ ప్రతిభ కనబరిచే విద్యార్థిగా నిలిచాడని తెలిపారు. అతని విజయం ద్రోణ స్కూల్‌కే కాకుండా గోకవరం ప్రాంతానికే గర్వకారణమని అన్నారు.ముఖ్య అతిథి దాసరి తమ్మన్న దొర మాట్లాడుతూ, లోకేష్ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ద్రోణ స్కూల్‌లో చదువుతున్న ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే ఈ విద్యాసంవత్సరం నుండి ఐఐటి-నీట్ పోటి పరీక్షలలో అత్యంత అనుభవం కల్గిన ఫాకల్టీ పర్యవేక్షణలో స్కూల్ అకాడమిక్ కర్రీకులం జరుగుతుందని, ఉచితంగా ఐఐటి నీట్ ఫౌండేషన్ శిక్షణ ఇస్తున్నారని , లీడ్ ప్రోగ్రాం ద్వారా డిజిటల్ క్లాసరూమ్స్ సదుపాయం ఉందని, ఈ విజయంతో ద్రోణ స్కూల్ గోకవరం మండలంలో అత్యున్నత స్థానంలో నిలిచిందని తెలియజేసారు. లోకేష్ సాధించిన ఈ ఘనతపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు...

# కష్టాలతో విసిగిపోయారా.. నిజంగా జీవితాన్ని గెలవాలంటే ఇలా మారి చూపించండి



జీవితంలో ఎత్తు పల్లాలు అనివార్యం. అవి మనల్ని బలపరిచే మెట్ల వంటివి. వైఫల్యాలను సవాళ్లుగా, విజయాలను ప్రోత్సాహంగా భావించండి. సానుకూల దృక్పథం, కృషి, సహనంతో జీవిత నిచ్చెనను ఎక్కండి. ప్రతి అడుగు మీకు కొత్త గమ్యాన్ని చూపిస్తుంది. ఈ ఎత్తు పల్లాలను స్వీకరించి, మీ జీవితాన్ని విజయవంతంగా, సంతోషంగా మార్చుకోండి. ఇందుకు ఈ సీక్రెట్ టిప్స్ మీకు ఉపయోగపడతాయి. జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం, ఇందులో ఎత్తు పల్లాలు సహజం. విజయాలు, వైఫల్యాలు, సంతోషాలు, బాధలు ఈ ప్రయాణంలో భాగమే. ఈ ఎత్తు పల్లాలు జీవిత మెట్లపై మనం ఎక్కే మెట్ల వంటివి. ప్రతి అడుగు మనల్ని కొత్త అనుభవాల వైపు, బలమైన వ్యక్తిత్వం వైపు నడిపిస్తుంది. జీవితంలోని ఈ ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో ఎలా స్వీకరించాలో, అవి మనల్ని ఎలా ఉన్నతంగా నిలబెడతాయో తెలుసుకుందాం.

**ఎత్తు పల్లాలు.. జీవితంలో అనివార్యం** : జీవితంలో ప్రతి వ్యక్తి విజయాలను, వైఫల్యాలను ఎదుర్కొంటాడు. విజయం మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపితే, వైఫల్యం ఓపికను, సహనాన్ని నేర్పిస్తుంది. ఈ రెండూ లేకపోతే జీవితం రుచిహీనంగా మారుతుంది. ఒక విజయవంతమైన వ్యక్తి కథను చూస్తే, దాని వెనుక అనేక వైఫల్యాలు, సవాళ్లు దాగి ఉంటాయి. ఉదాహరణకు, థామస్ ఎడిసన్ వేల సార్లు విఫలమైన తర్వాతే బల్బును కనుగొన్నాడు. వైఫల్యం అతన్ని ఆపలేదు, బదులుగా కొత్త మార్గాలను చూపించింది.

**వైఫల్యం: ఒక అవకాశం** : వైఫల్యాన్ని చాలామంది ప్రతికూలంగా చూస్తారు. కానీ, వైఫల్యం అనేది కొత్త పాఠాలను నేర్చుకునే అవకాశం. ఇది మన బలహీనతలను తెలియజేస్తుంది, మనలో మెరుగైన వ్యక్తిని తీర్చిదిద్దుతుంది. ఒక పరీక్షలో విఫలమైన విద్యార్థి మరింత కష్టపడి, తన లోపాలను సరిదిద్దుకుని విజయం సాధిస్తాడు. అదే విధంగా, వ్యాపారంలో నష్టపోయిన వ్యక్తి కొత్త వ్యూహాలతో మరింత బలంగా తిరిగి వస్తాడు. వైఫల్యం మనల్ని నిరాశపరచడానికి కాదు, మనల్ని మరింత దృఢంగా నిలబెట్టడానికి.

**విజయం: కృషి ఫలం** : విజయం అనేది కష్టపడిన వారికి లభించే బహుమతి. ఇది మనలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అయితే, విజయం శాశ్వతం కాదు. దానిని నిలబెట్టుకోవడానికి నిరంతర కృషి, నేర్చుకునే తత్వం అవసరం. ఒక విజయవంతమైన వ్యక్తి తన విజయాన్ని గర్వంగా భావించకుండా, దానిని మరింత ఎదగడానికి ఒక మెట్టుగా భావించాలి. ఉదాహరణకు, ఒక క్రీడాకారుడు ఒక పోటీలో గెలిచిన తర్వాత మరింత కష్టపడి, కొత్త లక్ష్యాలను సాధిస్తాడు.

**ఎత్తు పల్లాలను స్వీకరించడం**

జీవితంలో ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో స్వీకరించడం చాలా ముఖ్యం. ఈ క్రింది చిట్కాలు ఈ ప్రయాణంలో సహాయపడతాయి. ప్రతి అనుభవం ఒక పాఠంగా భావించండి. వైఫల్యం వచ్చినప్పుడు నిరాశ చెందకుండా, దాని నుండి నేర్చుకోండి. చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోండి. ప్రతి లక్ష్య సాధన మీకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. విజయం రాత్రికి రాత్రి సాధ్యం కాదు. సహనంతో, క్రమశిక్షణతో ముందుకు సాగండి. కుటుంబం, స్నేహితులు, గురువుల మద్దతు తీసుకోండి. వారి సలహాలు, ప్రోత్సాహం మీ బలాన్ని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.

**జీవితాన్ని ఇలా గెలిచేయండి..**

జీవితం అనేది ఒక నిచ్చెన లాంటిది. ప్రతి ఎత్తు, ప్రతి పల్లం ఒక మెట్టు. ఈ మెట్లను ఎక్కడానికి ధైర్యం, సహనం, నమ్మకం అవసరం. ఒక మెట్టు జారినా, మరో మెట్టును గట్టిగా పట్టుకోవడం నేర్చుకోవాలి. ప్రతి అడుగు మనల్ని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి నష్టాలను ఎదుర్కొని, కొత్త వ్యూహాలతో మళ్లీ విజయం సాధించాడు. అదే విధంగా, ఒక విద్యార్థి పరీక్షలో విఫలమై, మరింత కష్టపడి ఉత్తీర్ణత సాధించాడు. ఈ కథలు మనకు ఒకటే చెబుతాయి. మనం ఆగిపోకపోతే ఎత్తు పల్లాలు మనల్ని ఆపలేవు.

# అదిరే ఆతిథ్యం చింతపల్లి పకృతి అడవి అందాలు

## పర్యాటక ప్రేమికులను ఆకర్షిస్తున్న కొండ కోనలు





**చింతపల్లి అఖండ భూమి న్యూస్ (ప్రత్యేక కథనం ) జులై 21 :** అల్లూరి జిల్లా:చింతపల్లి పచ్చని కొండలు, ఎత్తయిన పర్వతాల పై నుండి పారుతున్న వాగులు, చల్లని సోయా గాలులు.ప్రకృతి ఒడిలోకి.ఆహ్వానిస్తున్నట్లుగా ఉంటుంది. చింతపల్లి, జి.మాడుగుల ప్రాంతం. ఇక్కడి ప్రతి మలుపులోనూ ప్రకృతి తన అందాలను ఒలకబోస్తోంది. ఉదయం పూట కొండలపై నుండి వచ్చే పొగమంచు, సాయంత్రం పూట చెట్ల గుండా వచ్చే చల్లని గాలి మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుంది. పక్షుల కిలకిలారాగాలు, జలపాతాల సంగీతం... ఇవన్నీ కలిపి "అందంగా ఆహ్వానం"పలుకుతున్నాయి.ఈ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో అతిథులకు ఇచ్చే ఆతిథ్యం మాత్రం అదిరే ఆతిథ్యం చిరునవ్వుతో పలకరించడం, స్వచ్ఛమైన సహజ సిద్ధమైన ఆహారం, మట్టి వాసనతో కూడిన బతుకు... ఇవే ఇక్కడి ప్రజల ప్రత్యేకత. ప్రకృతిని ఆస్వాదించడానికి, మన సంస్కృతిని తెలుసుకోవడానికి ఈ అందాలు తిలకించేందుకు ప్రాంతానికి రావాల్సిందే. పర్యాటకులను, బంధువులను ప్రకృతి తల్లి రెండు చేతులు చాచి ఆహ్వానిస్తోంది.ప్రకృతిని కాపాడుకుంటేనే ఈ అందాలు, ఈ ఆతిథ్యం రాబోయే తరాలకు అందుతాయి..

# ముఖ్యమంత్రి ప్రకటన ఆదివాసీలకు సంతృప్తిగా లేదు

## గిరిజనులకు ఇచ్చిన హామీ అమలు చేయవలసిందే!

## ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనరస



**కొయ్యూరు (పాడేరు) అల్లూరి జిల్లా జూలై 21 అఖండ భూమి :** ఆదివాసి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన సంతృప్తికరంగా లేదని ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనర్షలి అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం పాడేరు గిరిజన సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పి అప్పల నరస మాట్లాడుతూ జీవో నెంబర్ 3 రిజర్వేషన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమం, జీవో నెంబర్ 3, బాక్సైట్ సమస్యలపై సచివాలయంలో చేసిన సమీక్ష మరోసారి కాలం చెల్లిన మాటల రాజకీయాలు మాత్రమేనని స్పష్టమవుతోందని తెలిపారు. గిరిజనుల హక్కులు, అడవుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం చేస్తున్న వాగ్దానాలు గత అనుభవాలతోనే తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జీవో నెంబర్ 3 పై గతంలో ఉమ్మడి రాష్ట్రంలో తీసుకొచ్చిన జీవో-3 రిజర్వేషన్ ముఖ్యమంత్రి హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ ప్రత్యామ్నాయాలు చూస్తున్నాం అని చెప్పడం కేవలం సమయం గడిపే వ్యూహంమని. గిరిజనులకు 100శాతం రిజర్వేషన్, ఉద్యోగాలు నిజంగా కావాలంటే తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం యొక్క చట్టభద్దత పై సుప్రీం కోర్ట్ లో కౌంటర్ ఆపీడవిట్ దాఖాలు చేయాలన్నారు. 1/70 చట్టం రద్దు చేయాలని 1672 మంది గిరిజనేత్రరులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి మూడు సంవత్సరాల కావస్తున్న కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఇంప్లిడ్ పిటిషన్ కూడా వెయ్యలేదని తెలిపారు. ఈ పరిస్థితిలో 1/70 చట్టం పై అనుమానం వద్దని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తారా? లేదా అనే విషయాన్ని స్పష్టం చేయకుండా ఆదివాసులను గందరగోళం చేసే ప్రకటనలు సరైనది కాదన్నారు.బాక్సైట్ మరియు హైడ్రో సర్వేలు బాక్సైట్ విషయంలో ఆందోళన వద్దు అని చెప్పడం గిరిజనులను మళ్లీ తప్పుదారి పట్టించడం. అడవుల్లో జరుగుతున్న సర్వేలు, మైనింగ్ ప్రయత్నాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయయని గత పాలకుల అవినీతి అని చెప్పి తప్పుడు దారి చూపించడం సరికాదన్నారు. హైడ్రో, బాక్సైట్ అడవుల్లో సర్వే చేసిన వారిని తక్షణం అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని. ఇది మాట కాదు -- చర్య కావాలన్నారు. గిరిజన సంఘాలతో త్వరలో చర్చలు అని చెప్పడం పాత ట్రిక్. అని ఎన్నిసార్లు ఇలాంటి వాగ్దానాలు చేసి గిరిజనులను మోసం చేస్తారని ప్రశ్నించారు.నిజమైన సంక్షేమం కావాలంటే ముందు అడవుల్లో జరుగుతున్న అన్ని సర్వేలు, మైనింగ్ ప్రయత్నాలను తక్షణం నిలిపివేయాలని తెలిపారు. ప్రభుత్వం కార్పొరేట్ లాభాలకు అనుకూలంగా గిరిజనుల భూములు, అడవులను కాపాడకుండా వ్యవహరిస్తోందని స్పష్టమవుతోంది. మాటలు కాదు ప్రజల హక్కులను కాపాడే నిజమైన చర్యలుకావాలని. అన్నారు. గిరిజన సంఘాలు, ప్రజలు ప్రభుత్వం మాటలకు లొంగకుండా ఉద్యమం కొనసాగించాలని స్పష్టం చేశారు.

**పోరాట ఫలితంగానే జోన్ 1 లో అల్లూరి జిల్లాలి**

ఆదివాసీలా పోరాట ఫలితంగా అల్లూరి జిల్లాను జోన్ 1లో కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నూతన జిల్లా ఏర్పాటు సందర్భంగా రంపచోడవరం డివిజన్ తో కూడిన అల్లూరి జిల్లాను జోన్ 2లో విలీనం చేయడం వల్ల ఆదివాసీ ఉద్యోగులకు నష్టం జరిగే అవకాశం ఉందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాం. కానీ స్పందన లేదని, ఆదివాసీ ప్రజలు పోరాటం వల్ల ప్రభుత్వం సానుకూలం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి గిరిజన సమాఖ్య కూడా రాధాకృష్ణ, గిరిజన సంఘం, జిల్లా నాయకులు వంతల దాసు, నిరుద్యోగ సంఘం నాయకులు కర్జ వై కుమార్, గంపరాయి భాను సిహెచ్ రావు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు..

# రాత్రంతా ఉంచిన పాల గిన్నెను 2 నిమిషాల్లో ఎలా శుభ్రం చేయాలో మీకు తెలుసా



రాత్రంతా బయట ఉంచిన పాల గిన్నెను శుభ్రం చేయడం నిజంగా కష్టమే. పాలు విరిగిపోయినప్పుడు లేదా పాలతో గిన్నెలో అలాగే ఉంచినప్పుడు పాలకు సంబంధించిన మీగడ గిన్నెకు గట్టిగా అతుక్కుపోతుంది. సాధారణంగా కడగడం చాలా కష్టం. అయితే, ఈ మరకలను సులభంగా తొలగించగల కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి.

**1. వేడి నీరు, బేకింగ్ సోడా** : ముందుగా గిన్నెలో వేడి నీటిని పోసి కాసేపు నాననివ్వండి. తరువాత 1 టీస్పూన్ బేకింగ్ సోడా చల్లుకోండి. కొద్దిసేపు ఆగి స్పాంజ్ లేదా గట్టి బ్రష్ తో రుద్దండి. ఇది ఎండిన పాలు సులభంగా బయటకు రావడానికి సహాయపడుతుంది.

**2.** నిమ్మరసం లేదా వెనిగర్ ఉపయోగించడం నిమ్మరసం లేదా తెల్ల వెనిగర్ సహజ ఆమ్లంగా పనిచేస్తుంది. ఇది పాల ప్రోటీన్ పొరపై బాగా పనిచేస్తుంది. గిన్నెలో నిమ్మరసం లేదా వెనిగర్ పోసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత స్క్రబ్ చేసి శుభ్రం చేసుకోండి.

**3.** ఉప్పు, వేడి నీరు ఒక సహజ స్క్రబ్బర్. గోరువెచ్చని నీటితో కొంచెం ఉప్పు కలిపి, ఆ నీటితో గిన్నెను నానబెట్టండి. తర్వాత ఎండిన పాలను రుద్దండి.

**4.** ఒక గిన్నెలో కొంచెం డిష్ వాషింగ్ లిక్విడ్, వేడి నీటిని పోసి రాత్రంతా నానబెట్టినట్లయితే, ఉదయం సులభంగా కడగవచ్చు. పాల వాసనను కూడా తొలగిస్తుంది.

**5.** పాత టూత్ బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించండి . మీ చేతులు చేరలేని మూలల్లో పాత టూత్ బ్రష్ ఉపయోగించండి. ఇది మూలలకు అంటుకున్న ఎండిన పాలను తొలగించడానికి కూడా సహాయపడుతుంది. కడిగిన తర్వాత పూర్తిగా ఆరబెట్టండి. లేకుంటే వాసన అలాగే ఉండవచ్చు. రాత్రిపూట పాల పాత్రను బాగా కడిగితే తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవు. పాలను స్టీల్ లేదా గాజు పాత్రలో నిల్వ చేయడం వల్ల శుభ్రం చేయడం సులభం. ఎండిన పాల గిన్నెను రాత్రంతా శుభ్రం చేయడం మొదట్లో కష్టంగా అనిపించవచ్చు. కానీ పైన పేర్కొన్న చిట్కాలను పాటిస్తే అది సులభం అవుతుంది. మీకు కావలసిందల్లా కొంచెం ఓపిక, సరైన విధానం. మీరు క్రమం తప్పకుండా శుభ్రపరచడం కొనసాగిస్తే, భవిష్యత్తులో మీరు అలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559